# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 8

సోమవారం, జనవరి 15, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD







# భారీ పెట్టుబడులే లక్ష్యం

- నేటి నుంచి 19 వరకు సీఎం దావోస్ పర్యటన
- 70 మందికి పైగా పారిశ్రామిక దిగ్గజాలతో భేటీ అయ్యే అవకాశం
- ప్రపంచ ఆర్థిక వేదికపై ప్రసంగించనున్న రేవంత్

**హైదరాబాద్:** ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత రేవంత్‌రెడ్డి తొలి విదేశీ పర్యటన సోమవారం ప్రారంభం కానుంది. ఈ నెల 15 నుంచి 19 వరకు స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరగనున్న 'ప్రపంచ ఆర్థిక వేదిక(వరల్డ్ ఎకనామిక్ ఫోరం) 54వ వార్షిక సమావేశంలో పాల్గొనడానికి సీఎం నేతృత్వంలో తెలంగాణ అధికారిక బృందం తరలివెళ్లింది. ఆయన వెంట రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఉన్నతాధికారులు ఉన్నారు. రాష్ట్రంలో భారీ పెట్టుబడులే లక్ష్యంగా తమ దావోస్ పర్యటన సాగుతుందని శ్రీధర్‌బాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ప్రపంచ ఆర్థిక వేదిక సమావేశానికి వెళ్తున్న రాష్ట్ర అధికారిక బృందానికి ముఖ్యమంత్రి నేతృత్వం వహించడం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూలతలు, ప్రాధాన్యాలను ఈ వేదిక ద్వారా సీఎం నేతృత్వంలోని బృందం వివరించనున్నట్లు ఆయన తెలిపారు.

**ప్రభుత్వ ప్రాథమ్యాలను వివరించి..**

విదేశీ, భారతీయ పారిశ్రామికవేత్తలను కలుసుకొని కొత్త ప్రభుత్వ దార్శనికతను, ప్రాథమ్యాలను వివరించడానికి ప్రపంచ ఆర్థిక వేదిక ఒక అద్భుత అవకాశంగా సర్కారు భావిస్తోంది. ఐటీ రంగంలో అగ్రగామిగా, జీవ వైద్య శాస్త్ర రంగానికి ముఖ్య కేంద్రంగా అభివృద్ధి చెందిన తెలంగాణ బలాలను ప్రపంచానికి చాటిచెప్పి, భారీ పెట్టుబడులను ఆకర్షించడానికి దీన్ని చక్కటి



వేదికగా వినియోగించుకోవాలని నిర్ణయించింది. మూడు రోజుల దావోస్ పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు, ఉన్నతాధికారులు దాదాపు 70 మందికి పైగా పారిశ్రామిక దిగ్గజాలను కలవనున్నారు. ఈ వేదికలో నోవార్టిస్, మెడ్‌ట్రానిక్, ఆస్ట్రాజెనికా, గూగుల్, ఊబర్, మాస్టర్ కార్డ్, బేయర్, ఎల్డీసీ, యూపీఎల్ తదితర అంతర్జాతీయ సంస్థల సీఈవోలతో భేటీ కానున్నారు. భారత్‌కు చెందిన టాటా, విప్రో, హెచ్‌సీఎల్ టెక్, జేఎస్‌డబ్ల్యూ, గోద్రెజ్, ఎయిర్‌టెల్, బజాజ్ వంటి సంస్థల ప్రతినిధులతోనూ సమావేశమవడానికి ప్రణాళికలు సిద్ధం చేశారు. సీఐఐ, నాస్కామ్ వంటి వ్యాపార ఛాంబర్స్ ప్రతినిధులతోనూ భేటీ అవుతారు. దావోస్ పర్యటన విజయవంతం కావడానికి ఉన్న ఏ ఒక్క అవకాశాన్ని కూడా వదిలిపెట్టడం లేదని.. ఫార్మా, ఎలక్ట్రానిక్స్, డేటా సెంటర్లు, డిఫెన్స్, ఏరోస్పేస్, ఆహారశుద్ధి, పునరుత్పాదక ఇంధనం వంటి రంగాల్లో పెట్టుబడుల ఒప్పందాలపై సంతకాలు చేసే అవకాశం ఉందని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు.

**వైద్యం, వ్యవసాయంపై ప్రసంగించనున్న సీఎం**

తొలి దావోస్ పర్యటనలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రత్యేక గౌరవం దక్కింది. వరల్డ్ ఎకనామిక్ ఫోరం కాంగ్రెస్ సెంటర్‌లో ప్రసంగించాల్సిందిగా ఆయనను నిర్వాహకులు ఆహ్వానించారు. అక్కడ జరగబోయే చర్చాగోష్ఠిలో 'పురోగమిస్తున్న వైద్యరంగం'పై సీఎం మాట్లాడనున్నారు. 'ఫుడ్ సిస్టమ్స్ అండ్ లోకల్ యాక్షన్' అనే అంశంపై జరగనున్న అత్యున్నత స్థాయి సదస్సులోనూ రేవంత్ పాల్గొంటారు. ఈ సదస్సులో 'వాతావరణ మార్పుల ప్రభావం.. రైతుల జీవనోపాధి పరిరక్షణ.. వాతావరణం ప్రకారం సాగే వ్యవసాయాన్ని ప్రోత్సహించే చర్యలు' తదితర అంశాలపై ముఖ్యమంత్రి

- మిగతా 2వ పేజీలో

# వారంలో ఎర్రవల్లికి వస్తా: కేసీఆర్

**ములుగు:** వారం రోజుల్లో సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని తన వ్యవసాయ క్షేత్రానికి వస్తానని.. అక్కడ అందరం కలిసి మాట్లాడుకుందామని మాజీ ముఖ్యమంత్రి, భారాస అధినేత కె.చంద్రశేఖర్‌రావు అన్నారు. ములుగు మండలం వంటిమామిడిలోని అన్న దాత ఆగ్రో ఫర్టిలైజర్ దుకాణం యజ మాని ఏనుగు బాపురెడ్డితో ఆదివారం మొబైల్‌లో కేసీఆర్ హైదరాబాద్ నుంచి మాట్లాడారు. వ్యవసాయ క్షేత్రంలో పుచ్చకాయ తోట సాగు కోసం అవసర మైన విత్తనాలు, ఎరువులు, మల్చింగ్ పేపర్ ఇవ్వాలని ఆయనతో కేసీఆర్ అన్నారు. ప్రస్తుతం ఆరోగ్యంగా ఉన్నానని ఈ సందర్భంగా పేర్కొన్నారు.



కేసీఆర్‌తో ఫోన్లో మాట్లాడుతున్న బాపురెడ్డి

# బీజేపీ, కాంగ్రెస్ మళ్లీ కలిసి పని చేయబోతున్నాయి: కేటీఆర్



**హైదరాబాద్:** తెలంగాణలో రాజకీయం హీటెక్కుతోంది. రానున్న లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. కాంగ్రెస్ పార్టీలో చాలా మంది మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కోవర్టులు ఉన్నారని, కాంగ్రెస్, బీజేపీ కలిసి తెలంగాణను అభివృద్ధి చేద్దామన్న విషయం తెలిసిందే. బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు ఇటు బీజేపీ అటు కాంగ్రెస్ పార్టీల్లో కూడా చర్చనీయాంశంగా మారింది. తాజాగా బండి సంజయ్ వ్యాఖ్యలపై బీఆర్‌ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, ఎమ్మెల్యే కేటీఆర్ 'ఎక్స్' ట్విటర్ వేదికగా సంచలన వ్యాఖ్యలు చేశారు. 2018లో కరీంనగర్, నిజామాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్లలో బీజేపీ గెలుపులో కాంగ్రెస్ కీలకపాత్ర పోషించిందని అన్నారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ చెప్పినట్లుగా ఇరు పార్టీలు మళ్లీ కలిసి పని చేయబోతున్నట్లు తెలుస్తోందని అన్నారు. ఇక.. బండి సంజయ్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ కౌంటర్ ఇచ్చిన విషయం తెలిసిందే. బండి సంజయ్ వ్యాఖ్యలతో బీఆర్‌ఎస్, బీజేపీలు ఒకటేనని మరోసారి బయటపడిందని మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్ ఇచ్చారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్‌ఎస్ రెండుగా చీలి పోతుందని అన్నారు.

# కూలుస్తామంటే ఊరుకోం

మమ్మల్ని ముట్టుకునే దమ్ముందా?

కాంగ్రెస్ పార్టీ బలహీనంగా లేదు

ప్రశ్నిస్తే హిందూ వ్యతిరేకులా?

సంజయ్‌వి మతిలేని మాటలు: పొన్నం



**కరీంనగర్ కార్పొరేషన్:** 'ప్రభుత్వాన్ని కూలుస్తామంటే చూస్తూ ఊరుకోం.. మమ్మల్ని ముట్టుకొనే దమ్ముందా, కాంగ్రెస్ పార్టీ బలహీనంగా లేదు.. మా పార్టీలో కోవర్ట్ వ్యవస్థ లేదు, మా 64 మంది కుటుంబ సభ్యులమంతా కలిసే ఉన్నాం, నోరు.. ఒళ్లు దగ్గరపెట్టుకొని మాట్లాడాలి' అని రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బీజేపీ నేత బండి సంజయ్‌ని హెచ్చరించారు. ఆదివారం ఆయన కరీంనగర్‌లో మీడియాతో చిట్ చాట్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీఆర్‌ఎస్ కూలుస్తుందని బండి సంజయ్ చెప్పడంపై స్పందిస్తూ.. ఆయన జోస్యం చెబుతున్నారా, లేదంటే బీఆర్‌ఎస్ నాయకులు ఆయనకు సమాచారం ఇస్తున్నారా? అని ప్రశ్నించారు. ఇన్నాళ్లూ బీఆర్‌ఎస్, బీజేపీ ఒక్కటేనని తాము చెప్పిందే నిజమని దీనితో రుజువైందన్నారు. దేశంలో విధ్వంసం సృష్టించేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందన్న సంజయ్ వ్యాఖ్యలను మంత్రి తీవ్రంగా తప్పుపట్టారు. తాము దేశ నిర్మాణం చేసిన వారిమని, విధ్వంసాలు సృష్టించే పని తమకెందుని అన్నారు. ఇవి మతిలేని వ్యాఖ్యలని ధ్వజమెత్తారు. తాము జీవితంలో బీజేపీతో కలిసేది లేదని, రెండు పార్టీల దారులు వేరని స్పష్టం చేశారు. ఇంటర్మీడియెట్ ఫెయిల్ అయిన బండి సంజయ్ జోస్యాలు చెపుతున్నారని పొన్నం ఎద్దేవా చేశారు.

**పర్మినెంట్‌గా 'కేసీఆర్'లానే ఉండండి..**

'మీ నాయనకు సీఎం పదవి అనేది ఎడం కాలు చెప్పు అయింది. నీకు కూడా ఆ అక్షరాలు నచ్చట్లేదు.. పర్మినెంట్‌గా కేసీఆర్‌లానే ఉండండి. జీవితంలో సీఎం అనే పదవి తీసుకోకండి. సీఎం అనే పదమే మీకు పడదు. ఆ పదవి దిక్కే రాకండి. చాలా సంతోషం'అంటూ మాజీ మంత్రి కేటీఆర్‌ను ఉద్దేశించి పొన్నం వ్యాఖ్యానించారు. సీఎం పదవి కన్నా కేసీఆర్ అనే మూడు అక్షరాలు పవర్‌ఫుల్ అన్న కేటీఆర్ వ్యాఖ్యలపై ఆయన ఘాటుగా విమర్శించారు. అధికారం కోల్పోతామని కేటీఆర్ కలలో కూడా ఊహించలేదని, అందుకే అసహనంతో మాట్లాడుతున్నారని అన్నారు.

**అయోధ్యలో ఎన్నికల మార్కెటింగ్**

అయోధ్యలో ధర్మానికి విరుద్ధంగా ఎన్నికల మార్కె టింగ్ జరుగుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఇదే విషయం మాట్లాడితే హిందూ వ్యతిరేకులుగా ముద్ర వేస్తున్నారన్నారు.

# కాంగ్రెస్ సర్కారును కూల్చే కుట్ర

- ఎంపీ ఎన్నికల తరువాత ఎప్పుడైనా కూలే ప్రమాదం
- కేసీఆర్‌తో టచ్‌లో ఉన్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలు
- కేటీఆర్‌కు ఎంతుందో.. పొన్నంకూ అంతే అహంకారం
- గల్లీలో ఎవరున్నా ఢిల్లీలో ఉండాల్సింది మోదీ సర్కారే
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్



**కరీంనగర్‌టౌన్/ఎల్కతుర్తి:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు మాజీ సీఎం కేసీఆర్ పెద్దఎత్తున కుట్ర చేస్తున్నారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ ఎన్నికల తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడైనా కూలిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కాంగ్రెస్‌లో కేసీఆర్‌కు కోవర్టులున్నారని, గత ఎన్నికల్లో ఆయన వారికి పెద్దఎత్తున నిధులు ఇచ్చారని ఆరోపించారు. ఇప్పుడు కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడానికి కేసీఆర్ స్కెచ్ వేస్తున్నారని, ఆ పార్టీ ఎమ్మెల్యేలు కేసీఆర్‌కు టచ్‌లో ఉన్నారని అన్నారు. ప్రభుత్వాన్ని కూల్చే ప్రయత్నం చేసి ఆ నిందను బీజేపీపైకి నెట్టివేసినా ఆశ్చర్యం లేదని సంజయ్ ధ్వజమెత్తారు. ఆదివారం కరీంనగర్‌లో బండి సంజయ్ సమక్షంలో మానకొండూరు నియోజక వర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్, బీఆర్‌ఎస్ నేతలు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ.. యాదాద్రి అక్షింతలు పంచితే అధికారంలోకి వచ్చేవాళ్లమని కేటీఆర్ అంటున్నారని, పంచొద్దని ఎవరు అన్నారని ప్రశ్నించారు. 'భద్రాద్రి రామాలయానికి తలంబ్రాలు కూడా తీసుకురానోడు.. ఎములాడ రాజన్నకు, కొండగట్టుకు, ధర్మపురి ఆలయాలకు నిధులిస్తామని మోసం చేసిన వ్యక్తి కేసీఆర్'అని అన్నారు. ప్రజలు కేసీఆర్‌ను మర్చిపోయారని, బయటికి వస్తే ఎవరూ పట్టించుకోరని ఎద్దేవా చేశారు. గల్లీలో ఎవరు అధికారంలో ఉన్నా.. ఢిల్లీలో ఉండాల్సింది మోదీనే అని ప్రజలు భావిస్తున్నారని పేర్కొన్నారు.

**కాంగ్రెస్ నేతల దుష్ప్రచారం..**

బీఆర్‌ఎస్, బీజేపీ ఒక్కటేనని కాంగ్రెస్ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని.. అలాంటి కాంగ్రెస్ నేతలను చూస్తే జాలేస్తుందని బండి సంజయ్ అన్నారు. రాష్ట్ర ప్రజల బతుకులను సర్వనాశనం చేసిన బీఆర్‌ఎస్‌ను పూర్తిగా

- మిగతా 2వ పేజీలో

# ప్రాణం తీసిన చైనా మాంజా!

మాంజా గొంతుకు చుట్టుకోవడంతో ఆర్మీ అధికారికి తీవ్రగాయం

లంగర్‌హౌస్ ఫ్లైఓవర్ మీదుగా వెళ్తుండగా ఘటన

చికిత్స పొందుతూ ఆస్పత్రిలో కన్నుమూత



**హైదరాబాద్/లంగర్‌హౌస్:** హైదరాబాద్‌కు అక్రమంగా దిగుమతి అయిన చైనా మాంజా ఓ ఆర్మీ అధికారి ప్రాణం తీసింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విశాఖపట్నం జిల్లా పెదవాల్తేరుకు చెందిన కాగితాల కోటేశ్వర్‌రెడ్డి ఆర్మీలో నాయకగా పని చేస్తున్నారు. ప్రస్తుతం లంగర్‌హౌస్‌లో ఉన్న మిలటరీ ఆస్పత్రిలో విధులు నిర్వర్తిస్తున్నారు. భార్య ప్రత్యూష, రెండేళ్ల కుమార్తెతో కలిసి బాపునగర్‌లో నివసిస్తున్నారు. విధులకు హాజరయ్యేందుకు శనివారం ద్విచక్ర వాహనంపై బాపునగర్ నుంచి లంగంహౌస్ వైపు వస్తున్నారు. సాయంత్రం 6.30 గంటల సమయంలో లంగర్‌హౌస్ ఫ్లైఓవర్‌పై ప్రయాణిస్తున్న ఆయన మెడకు ఎగురుకుంటూ వచ్చిన పతంగికు కట్టిఉన్న చైనా మాంజా చుట్టుకుంది. ఆయన అప్రమత్తమయ్యేలోపే మాంజా గొంతుకు బిగుసుకుని కోసుకుపోయింది. దీంతో గొంతుపై తీవ్రగాయమై కోటేశ్వర్‌రెడ్డి వాహనంపై నుంచి కింద పడిపోయారు. రక్తం మడుగులో పడి ఉన్న ఆయన్ను గుర్తించిన స్థానికులు చికిత్స కోసం ఆయన పనిచేసే మిలటరీ ఆస్పత్రికి తరలించారు. అక్కడి వైద్యులు రెండు గంటలపాటు శ్రమించినా ఫలితం దక్కలేదు. కోటేశ్వర్‌రెడ్డి చికిత్స పొందుతూ శనివారం రాత్రి

# కరెంటు పోతే ఫిర్యాదు చేయండి

- 17 నుంచి వార్షిక మరమ్మతులు
- ఆ సమయంలో సరఫరాకు తాత్కాలిక అంతరాయం
- టీఎస్ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్

**హైదరాబాద్:** సంక్రాంతి సందర్భంగా పతంగులు కరెంటు తీగలపై పడి సరఫరా నిలిచిపోయినా, ఇతర విద్యుత్ సమస్యలు వచ్చినా వెంటనే 1912 నంబరుకు ఫోన్‌చేసి గానీ, తమ సంస్థ ఎక్స్ లేదా ఫేస్‌బుక్ ఖాతాలో గానీ ఫిర్యాదు చేయాలని ప్రజలకు దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ(టీఎస్ఎస్పీడీసీఎల్) సీఎండీ ముషారఫ్ ఫారూఖీ సూచించారు. ఈ నెల 17 నుంచి వచ్చే నెల 20 వరకూ విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, సబ్‌స్టేషన్ వ్యవస్థల వార్షిక మరమ్మతులు చేపట్టనున్నట్లు తెలిపారు. పనులు జరిగే ప్రాంతాల్లో రెండు గంటల సేపు సరఫరా నిలిపివేస్తామని వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు. ఎప్పటికప్పుడు ఈ సమాచారాన్ని ఆ ప్రాంత వినియోగదారుల సెల్‌ఫోన్లకు సంక్షిప్త సందేశాల రూపంలో, ఇతర మార్గాల్లో తెలియజేయాలని అధికారులకు సూచించారు. ఆదివారం సంస్థ ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష జరిపారు. వేసవిలో పెరిగే విద్యుత్ డిమాండును తట్టుకునేలా సరఫరా మెరుగు పరిచేందుకు వార్షిక మరమ్మతులు చేయాలని ఆదేశించారు. దక్షిణ డిస్కం పరిధిలో గతంలో అత్యధికంగా రోజువారీ విద్యుత్ డిమాండు 9,860 మెగావాట్లు నమోదైందని, ఈసారి కూడా అదేస్థాయిలో రావచ్చని అంచనా వేస్తున్నామన్నారు. విద్యుత్ సరఫరా, బిల్లుల్లో తప్పులపై ఫిర్యాదులు రాగానే వెంటనే పరిష్కరించాలని సూచించారు.




వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
సోమవారం, జనవరి 15, 2024

# భారీ పెట్టుబడులే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

ప్రసంగిస్తారు. ఏఐ పరిశ్రమ వర్గాలు ఏర్పాటు చేస్తున్న చర్చా వేదికలో 'డెవలపింగ్ స్కిల్స్ ఫర్ ఏఐ' అనే అంశంపై మంత్రి శ్రీధర్‌బాబు ప్రసంగించనున్నారు. టెక్ కంపెనీలు, వర్తక సంస్థల ప్రతినిధులు, ప్రవాస భారతీయ పారిశ్రామికవేత్తలను మంత్రి కలవనున్నారు. ఈ పర్యటనలో ప్రపంచ ఆర్థిక వేదిక అధ్యక్షుడు బర్గె బ్రెండ్‌తో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు, అధికారులు సమావేశం కానున్నారు. తెలంగాణతో ప్రపంచ ఆర్థిక వేదికకు బలమైన వ్యవస్థీకృత సంబంధాలు ఉన్నాయని, హెల్త్ కేర్, లైఫ్ సైన్సెస్ రంగంపై ఫోరానికి సంబంధించిన 'సెంటర్ ఫర్ ఫోర్త్ ఇండస్ట్రియల్ రెవల్యూషన్' సదస్సు త్వరలో హైదరాబాద్‌లో జరగబోతోందని శ్రీధర్‌బాబు తెలిపారు.

# దావోస్‌లో 12 భారత పెవిలియన్లు

**దావోస్:** ప్రపంచ ఆర్థిక వేదిక(డబ్ల్యూఈఎఫ్) 54వ వార్షిక సమావేశం సోమవారం దావోస్‌లో ప్రారంభం కానుంది. ఇందులో భారత్ సహా వివిధ దేశాలకు చెందిన 2,800 మంది నేతలు పాల్గొంటున్నారు. వీరిలో 60 మందికిపైగా ప్రభుత్వాధినేతలూ ఉంటారు. భారత్ నుంచి కేంద్ర మంత్రులు స్మృతీ ఇరానీ, అశ్వినీ వైష్ణవ్, హర్‌దీప్ సింగ్ పురీ, తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర సీఎంలు రేవంత్‌రెడ్డి, సిద్ధరామయ్య, ఏక్‌నాథ్ శిందేలు, రాష్ట్రాల మంత్రులు పలువురు, వంద మందికిపైగా సీఈవోలు పాలుపంచుకుంటున్నారు. అయిదు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో వాతావరణ మార్పులు, ఘర్షణలు, నకిలీ వార్తలు సహా పలు అంశాలపై చర్చించే అవకాశం ఉంది. ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్, చైనా ప్రధాని లీ కియాంగ్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ, అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్, జాతీయ భద్రతా సలహాదారు జేక్ సలివన్ తదితరులు పాలుపంచుకుంటారు. ఈ దఫా డబ్ల్యూఈఎఫ్‌లో భారత్‌కు చెందిన దాదాపు డజను లాంజ్‌లు, పెవిలియన్లు ఏర్పాటయ్యాయి. ఇందులో తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్రలకు సంబంధించినవి ఉన్నాయి.


# ప్రాణం తీసిన చైనా మాంజా!

9.30 సమయంలో కన్నుమూశారు. కేసు నమోదు చేసు కున్న లంగర్‌హౌస్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం కుటుంబీకులకు అప్పగించారు.

**కట్టడి చేసినా.. విచ్చలవిడిగా...**


మనుషులతో పాటు పక్షులు, ఇతర ప్రాణులకు ముప్పు కలిగించే చైనా మాంజాను కట్టడి చేయాలని నగర పోలీసులు గత నెల నుంచే ప్రయత్నాలు ప్రారంభించారు. మాంజా రవాణా, నిల్వ, విక్రయంపై నిఘా ఉంచి అనేక కేసులు నమోదు చేశారు. అయినప్పటికీ ధనార్జనే ధ్యేయంగా అనేక మంది వ్యాపారులు చైనా మాంజాను అక్ర మంగా తీసుకువచ్చి విక్రయించారు. శని, ఆదివారాల్లో ఈ మాంజా ప్రభావం నగర వ్యాప్తంగా కనిపించింది. అనేక మంది వాహనచోదకులు దీని బారినపడి గాయ పడ్డారు. రాజధానిలోని అనేక ప్రాంతాల్లో పక్షులు ఈ మాంజా కారణంగా తీవ్రంగా గాయ పడటం, చనిపోవడం కనిపించింది. నగరంలోని దాదాపు అన్ని ఫ్లైఓ వర్లు 'డేంజర్ జోన్లు'గా మారాయి. మాంజా కారణంగా వాహనాలు సడన్‌గా వేగాన్ని తగ్గిం చ డం.. వెనుక వచ్చే వాహనాలు ఢీకొట్టడంతో పలుచోట్ల ప్రమాదాలు చోటుచేసు కున్నాయి.

# హత్యా రాజకీయాలు చెల్లవు: కేటీఆర్



**నాగర్‌కర్నూల్:** తెలంగాణలో హత్యా రాజకీయాలు చెల్లవని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా తెలంగాణలో హత్య రాజకీయాలు మొదలయ్యాయని మం?డిపడ్డారు. పార్టీ కార్యకర్తలపై దాడులు జరిగితే ఊరుకోమని హెచ్చరించారు. తెలంగాణలో హింసా రాజకీయాల సంస్కృతిని ప్రోత్సహిస్తే ప్రజలు తిరగబడతారని హెచ్చరించారు. ప్రతి ఒక్క కార్యకర్తకు పార్టీ మొత్తం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. కొల్లాపూర్‌లో కాంగ్రెస్ నాయకుల చేతిలో హత్యకు గురైన బీఆర్ఎస్ కార్యకర్త రిటైర్డ్ ఆర్మీ జవాన్ మల్లేష్ కుటుంబాన్ని ఆదివారం కేటీఆర్ పరామర్శించారు. మల్లేష్ కుటుంబానికి పార్టీ తరఫున రూ.5 లక్షల ఆర్థిక సాయం అందించారు. పార్టీ తరపున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో కేటీఆర్ వెంట పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. అంతకుముందు కేటీఆర్ ఇటీవలే సోదరుడిని కోల్పోయిన దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని పరామర్శించారు. వెంకటేశ్వర్‌రెడ్డి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

# శాసన వ్యవస్థ సచివాలయ సలహాదారుగా ప్రసన్నకుమార్



**హైదరాబాద్:** తెలంగాణ శాసనసభ, శాసనమండలి వ్యవస్థ సచివాలయ సలహాదారు (అడ్వైజర్ టు తెలంగాణ లెజిస్లేచర్ సెక్రటేరియట్)గా సూర్యదేవర ప్రసన్నకుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు శాసనసభ కార్యదర్శి డాక్టర్ వి.నరసింహాచార్యులు ఉత్తర్వులు జారీ చేశారు. శాసన వ్యవస్థ సచివాలయం పనితీరు మరింత సమర్థంగా ఉండేలా ప్రభుత్వ ప్రతిపాదనల మేరకు ఈ నియామకం చేపట్టినట్లు తెలుస్తోంది. ప్రసన్నకుమార్ కేంద్ర ప్రభుత్వంలో సుమారు 30 ఏళ్లపాటు విభిన్న హోదాల్లో సేవలందించారు. గతంలో అయిదేళ్లపాటు లోక్‌సభ స్పీకర్‌కు ఓఎస్డీగా పనిచేశారు. భారత ఉప రాష్ట్రపతి/రాజ్యసభ ఛైర్మన్ కార్యాలయంలో జాయింట్ డైరెక్టర్, డైరెక్టర్‌గా ఆరేళ్లకుపైగా సేవలందించారు. దాదాపు మూడేళ్లపాటు దిల్లీ శాసనసభ కార్యదర్శిగా పనిచేశారు. భారత ప్రధాన న్యాయమూర్తి కార్యాలయంలో ఓఎస్డీగా, సుప్రీంకోర్టులో రిజిస్ట్రార్‌గా కూడా కొంతకాలం పనిచేశారు. లోక్‌సభ టీవీ ఏర్పాటులో కీలక పాత్ర పోషించారు. రాజ్యసభ టీవీ వ్యవస్థాపకుల్లో ఒకరిగా గుర్తింపు పొందారు. ఆరంభంలో దిల్లీలో ఆకాశవాణి వార్తా విభాగంలో తెలుగు న్యూస్‌కాస్టర్‌గా, విభాగాధిపతిగా, వార్తా విభాగంలో పరిపాలన బాధ్యతలను కూడా నిర్వర్తించారు. ఖమ్మం జిల్లాకు చెందిన ప్రసన్నకుమార్ దిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం నుంచి పర్యావరణ శాస్త్రంలో ఎమ్మెస్సీ, ఎంఫిల్ డిగ్రీలు, దిల్లీ విశ్వవిద్యాలయం నుంచి న్యాయశాస్త్రంలో డిగ్రీ పొందారు. కార్యనిర్వాహక, శాసన, న్యాయ వ్యవస్థల పనితీరుపై అవగాహన ఉన్న ప్రసన్నకుమార్‌ను తెలంగాణ శాసన వ్యవస్థ సచివాలయ సలహాదారుగా ఎంపిక చేస్తూ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. ఈ నిర్ణయాన్ని స్వాగతించారు.

# ఎమ్మెల్సీలు @ సస్పెన్స్

## ఎమ్మెల్యే కోటాపై కాంగ్రెస్‌లో కొనసాగుతున్న తర్జనభర్జన

### ఎమ్మెల్యేలు, గవర్నర్ కోటాల్లో రెండు చొప్పున, ఇతర కోటాల్లో మరో రెండు సీట్లు

**హైదరాబాద్:** ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ చాన్స్ ఎవరికి అన్న దానిపై కాంగ్రెస్ పార్టీలో ఇంకా ఉత్కంఠ కొనసాగుతోంది. రెండు రోజులుగా ఢిల్లీ వేదికగా పలుమార్లు భేటీలు జరిగినా.. అభ్యర్థుల ఎంపిక ఓ కొలిక్కి వచ్చిందని గాంధీ భవన్ వర్గాలు చెప్తున్నా.. అభ్యర్థులు ఎవరనే దానిపై ఆది వారం రాత్రి వరకు కూడా ఎలాంటి ప్రకటన రాలేదు. ఈ నెల 18లోపు నామినేషన్లు దాఖలు చేయాల్సిన నేపథ్యంలో.. సోమవారం లేదా మంగళవారం (16న) అభ్యర్థులను ప్రకటించవచ్చని సమాచారం.

**ఎవరెవరికి చాన్స్?**

తుంగతుర్తి అసెంబ్లీ టికెట్‌ను త్యాగం చేసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ ఉద్యమకారుడు అద్దంకి దయాకర్, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్ ఇద్దరూ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ఖరారైనట్టు గాంధీ భవన్ వర్గాలు చెప్తున్నాయి. ఇదే సమయంలో మైనార్టీ నేతను ఎమ్మెల్సీగా చట్టసభకు పంపి కేబినెట్ అవకాశం ఇవ్వాలనే కోణంలో మాజీ మంత్రి షబ్బీర్‌అలీ పేరు కూడా పరిశీలనలో ఉన్నట్టు సమాచారం. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్‌గాంధీ, కేసీ వేణుగోపాల్, సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తదితరులు జరిపిన చర్చల్లో.. ఇందులో ఇద్దరు పేర్లను ఖరారు చేశారని, అధికారికంగా ప్రకటించడమే తరువాయి అని గాంధీభవన్ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

**ఆ రెండు అభ్యర్థిత్వాలపైనా చర్చ**

ఇక గవర్నర్ కోటాలో ఖాళీగా ఉన్న మరో రెండు ఎమ్మెల్సీ పదవులపైనా కాంగ్రెస్ కసరత్తు పూర్తి చేసినట్టు తెలుస్తోంది. ఈ కోటాలో ఇప్పటికే పలువురి పేర్లు తెరపైకి వచ్చాయి. తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరాం పేరును పరిశీలిస్తున్నారనే చర్చ జరుగుతున్నా.. రాజకీయ పార్టీకి అధ్యక్షుడిగా ఉన్న ఆయన అభ్యర్థిత్వానికి గవర్నర్ ఆమోదం విషయంలో ఇబ్బంది రావొచ్చనే చర్చ జరిగినట్టు సమాచారం. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీగా కోదండరాంకు అవకాశం దక్కుతుందని అంటున్నారు. వీలుంటే ఇప్పుడు లేదంటే మరోమారు ఎమ్మెల్యే కోటాలో ఆయనను శాసన మండలికి పంపు తారని.. సాంకేతిక సమస్యలను అధిగమించగలిగితే గవర్నర్ కోటాలోనే సిఫార్సు చేయవచ్చని తెలిసింది. మరోవైపు గవర్నర్ కోటాలో మైనార్టీలకు అవకాశం కల్పించే అంశాన్ని కాంగ్రెస్ పార్టీ పరిశీలిస్తోంది. ఈ కోటా కింద హైదరాబాద్ కేంద్రంగా విద్యాసంస్థలను నిర్వహిస్తున్న జాఫర్ జావేద్, సియాసత్ పత్రిక ఎడిటర్ జాహెద్ అలీఖాన్‌ల పేర్లు కొత్తగా తెరపైకి వచ్చాయి. అయితే గతంలో తనకు వచ్చిన రాజ్యసభ అవకాశాన్ని జాహెద్ అలీఖాన్ తిరస్కరించిన నేపథ్యంలో.. ఆయన కుమారుడు అమేర్‌అలీ ఖాన్‌ను ఎంపిక చేయవచ్చని అంటున్నారు.

**ఆ రెండు దాదాపు ఖరారేనా?**

మహబూబ్‌నగర్ జిల్లా స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా మాజీ మంత్రి జి.చిన్నారెడ్డి పేరు దాదాపు ఖరారు చేయగా.. నల్లగొండ-వరంగల్-ఖమ్మం జిల్లాల గ్రాడ్యుయేట్ నియోజకవర్గ అభ్యర్థిగా గత ఎన్నికల్లో ఓటమి పాలైన చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న అభ్యర్థిత్వానికి కాంగ్రెస్ అధిష్టానం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్టు సమాచారం. అయితే ప్రస్తుతానికి రెండు ఎమ్మెల్యే కోటా పేర్లను మాత్రమే ప్రకటిస్తారని, సమయాన్ని బట్టి మిగిలిన నాలుగు ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాలను అధికారికంగా ప్రకటిస్తారని గాంధీభవన్ వర్గాలు చెప్తున్నాయి.




**నామినేటెడ్ పదవుల టెన్షన్**

రాష్ట్రంలో నామినేటెడ్ పోస్టుల భర్తీ అంశం కాంగ్రెస్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. సంక్రాంతికి ముందే ఈ పోస్టులను భర్తీ చేస్తారని గతంలో చర్చ జరిగినా కసరత్తు ఓ కొలిక్కిరాలేదు. తొలిదశలో పది వరకు కార్పొరేషన్లకు చైర్మన్లు, డైరెక్టర్లను ప్రకటిస్తారని భావించారు. తర్వాత ఈ సంఖ్య 18కి చేరింది. ఈ క్రమంలో తొలిదఫాలో 9 లేదా 18 కార్పొరేషన్ల పదవులను ఈ నెల 20 తర్వాత ప్రకటిస్తారని గాంధీభవన్ వర్గాలు చెప్తున్నాయి. ఇందులో పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులకు ప్రాధాన్యత ఇచ్చే అవకాశాలు ఉన్నాయి.

**సామాజిక కోణంలోనూ..**

సామాజిక కోణంలోనూ సరిపడేలా ఎస్సీ సెల్ చైర్మన్ నాగరిగారి ప్రీతం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనా రెడ్డి, ఎన్ఎస్ యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్, టీపీసీసీ ఫిషర్ మెన్ సెల్ చైర్మన్ మెట్టుసాయికుమార్‌లకు తొలిదఫాలోనే అవకాశం ఇవ్వనున్నారని తెలుస్తోంది. అయితే ఎవరికి, ఏ కార్పొరేషన్ ఇస్తారన్న అంశం బయ టికి రాకుండా కాంగ్రెస్ పార్టీ జాగ్రత్తలు తీసుకుంటోంది. మహిళల కోటా కింద తొలిదఫాలో మాజీ మంత్రి పుష్ప లీలకు అవకాశం రావొచ్చని, ఆమెను మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా నియ మించవచ్చని గాంధీభవన్ వర్గాలు చెప్తున్నాయి. నామి నేటెడ్ పోస్టుల జాబితా ఇప్పటికే రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహా రాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీకి చేరిందని అంటున్నాయి.

# కాంగ్రెస్ సర్కారును కూల్చే కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

బొందపెట్టేదాకా విశ్రమించబోమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేరాలంటే కేంద్రంలో బీజేపీ ఎంపీలు ఎక్కువగా గెలవాలన్నారు.

**అయోధ్యపై రగడ ఎందుకు?**

అయోధ్య రామమందిర ఉత్సవం రాజకీయాలకు అతీతంగా జరిగే కార్యక్రమమని, దీనిపై రగడ ఎందుకని బండి సంజయ్ ప్రశ్నించారు. అసలు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ లు రామ మందిర నిర్మాణానికి అనుకూలమా? వ్యతిరేకమా? సమాధానం చెప్పా లన్నారు. ఒకనాడు కాంగ్రెసోళ్లు అయోధ్యలోనే రాముడు పుట్టారనడానికి ఆధారాలేమిటని ప్రశ్నించారని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు తీర్పు వెలువడగానే ఈ దేశంలో విధ్వంసం జరగాలని కోరుకున్న పార్టీ కాంగ్రెస్ అన్నారు. కానీ దేశ ప్రజలు ప్రశాంతంగా ఉంటూ కోర్టు తీర్పును స్వాగతించే సరికి జీర్ణించుకోలేక అడ్డగోలుగా మాట్లాడుతున్నారన్నారు.

**చిల్లర రాజకీయాలు మానుకోవాలి**

కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు చిల్లర రాజకీయాలు మానుకోవాలని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ హితవు పలికారు. ఆదివారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ వీరభద్రస్వామిని దర్శించుకున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కొడుకు కేటీఆర్‌కు ఎంత అహకారం ఉందో మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కూడా అంతే అహంకారం ఉందని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకుల మాటలనే పొన్నం ప్రభాకర్ కాపీ కొడుతున్నారని ఎద్దేవా చేశారు. బీజేపీని నిందిస్తే పొన్నంకు ఏమి వస్తుందో అర్థం కావడం లేదన్నారు. అధికారంలో ఉన్నా లేకపోయిన ప్రజలు మనల్ని చూసి గర్వపడాలని పేర్కొన్నారు. ఇప్పటికైనా విమర్శలు మానుకొని అభివృద్ధిలో ముందుకు సాగాలని సూచించారు. రాబోయో ఎన్నికల్లో ఎక్కడి నుంచి పోటీ చేస్తారని ఓ మిత్రుడు అడగడంతో పార్టీ తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో బీజేపీ 350 సీట్లకు పైగా గెలవడం ఖాయమని అన్నారు. తెలంగాణలో ఎంతమంది బీజేపీ ఎంపీలను గెలిపిస్తే అంత ఎక్కువగా నిధులు తీసుకొచ్చి రాష్ట్రం అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు.

# బీజేపీలో 'గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ' జోష్

**ఓటర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి**

**నల్లగొండ -వరంగల్-ఖమ్మం పట్టభద్రుల టికెట్ రేసులో ప్రకాశ్‌రెడ్డి, కాసం, గుజ్జుల**



**హైదరాబాద్:** పట్టభద్రుల నియోజకవర్గం నుంచి శాసనమండలికి జరగనున్న ఎన్నికల్లో గెలిచి సత్తా చాటాలని బీజేపీ ఉవ్విళ్లూరుతోంది. గతేడాది హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి జరిగిన ఎన్నికల్లో ఏవీఎన్‌రెడ్డి బీజేపీ బీ-ఫామ్‌పై గెలిచి మండలిలో అడుగుపెట్టిన విషయం తెలిసిందే. త్వరలో ఉమ్మడి నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ సీటుకు జరిగే ఎన్నికల్లోనూ ఈ ఫలితమే పునరావృతం చేయాలని రాష్ట్ర నాయకత్వం భావిస్తోంది. పట్టభద్రుల స్థానం నుంచి గెలుపునకు ఓటర్ల నమోదు కీలకం కావడంతో దానిపై దృష్టి పెట్టింది. ఇందుకోసం పాతవారితోపాటు పెద్దఎత్తున కొత్తగా డిగ్రీలు, పీజీలు పూర్తిచేసిన వారిని ఓటర్లుగా నమోదు చేసేందుకు అనుసరించాల్సిన వ్యూహానికి పదును పెడుతోంది. ఓటర్ల నమోదుకు సంబంధించి పెద్దమొత్తంలో ఫామ్-18 దరఖాస్తులను ము ద్రించి పోలింగ్ బూత్ స్థాయి వరకు పంపాలని, ఇందుకోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు తెలిసింది. ఈ స్థానానికి గత ఎన్నికల్లో పార్టీ పరంగా జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని భావిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో తగిన ఓట్లు దక్కని ఈ మూడు ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ సీటును గెలుచుకోవడం ద్వారా సత్తా చాటాలని నాయకత్వం యో చిస్తోంది. లోక్‌సభ ఎన్నికలు ముగియగానే... ఈ ఎమ్మెల్సీ ఎన్నిక జరిగే అవకాశం ఉండటంతో పార్టీ కి సానుకూలత పెరుగుతుందని అంచనావేస్తోంది.

**పార్టీ లో తీవ్ర పోటీ**

ఈ సీటు కోసం బీజేపీ నేతల మధ్య పోటీ కూడా తీవ్రంగానే ఉంది. ఈ టికెట్‌ను తనకు కేటాయించాలని డా.ఎస్.ప్రకాశ్‌రెడ్డి ఇప్పటికే నాయకత్వాన్ని కోరగా, రాష్ట్ర పార్టీ ప్రధానకార్యదర్శి డా.కాసం వెంకటేశ్వర్లు యాదవ్ కూడా ఈ సీటును కోరుకుంటున్నారు. గతంలో పోటీచేసి ఓడిన ప్రధానకార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి కూడా రేసులో ఉన్నారు. వీరితోపాటు వివిధ విద్యాసంస్థల అధినేతలు, విద్యావేత్తలు కూడా బీజేపీ టికెట్‌ను కోరుకుంటున్న వారిలో ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో జనగామ స్థానం నుంచి గెలుపొందిన బీఆర్ఎస్ నేత పల్లా రాజేశ్వర్ రెడ్డి రాజీనామాతో నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ సీటు ఖాళీ అయిన విషయం తెలిసిందే. ఈ స్థానానికి జూన్ 8 లోగా ఎన్నిక నిర్వహించాల్సి ఉండటంతో కేంద్ర ఎన్నికల సంఘం సైతం ఓటర్ల నమోదుకు షెడ్యూల్ విడుదల చేసింది. ఇందుకు ఫిబ్రవరి 6 వరకు దరఖాస్తుకు అవకాశం కల్పించింది. పట్టభద్రుల నియోజకవర్గంలో ఓటు హక్కు వినియోగించుకోవాలనుకుంటే తప్పనిసరిగా ఫ్రెష్‌గా ఓటరుగా నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ స్థానం నుంచి పోటీకి ఉత్సాహం చూపుతున్న ఇతర పార్టీ ల నాయకులు సైతం ఓటరు నమోదుపై ప్రత్యేక దృష్టి పెట్టారు. స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేసేవారు సైతం ఈ విషయంలో తమ ప్రయత్నాల్లో నిమగ్నమయ్యారు. ఈ పట్టభద్రుల సీటుకు ఓటర్ల నమోదుకు మాజీ ఎమ్మెల్సీ ఎన్.రామచంద్రరావును ఇన్‌చార్జిగా నియమించారు.

# నీరు విడుదల చేయండి ఉత్తమ్‌కి హరీశ్‌రావు ఫోన్

**సిద్దిపేట:** సిద్దిపేట ప్రాంత రైతులు యాసంగి పంటలకు నీళ్లు లేక ఆందోళన చెందుతున్నారని, రంగనాయకసాగర్‌లోకి నీటిని పంపింగ్ చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు కోరారు. సిద్దిపేట నుంచి ఆదివారం మంత్రితో హరీశ్‌రావు ఫోన్‌లో మాట్లాడారు. నీటి లభ్యత ఉన్న మధ్య మానేరు లేదా అనంతగిరి రిజర్వాయర్ నుంచి 1.5 టీఎంసీల నీటిని వెంటనే పంపింగ్ చేయాలని కోరారు. దీని వల్ల సుమారు 55 వేల ఎకరాల పంటలకు మేలు చేకూరుతుందన్నారు. రైతుల ప్రయోజనాల దృష్ట్యా చర్యలు చేపట్టాలని కోరారు. అధికారులతో చర్చించి నీటి పంపింగ్‌కు ఆదేశిస్తామని మంత్రి హామీ ఇచ్చారని హరీశ్‌రావు తెలిపారు. అంతకుముందు సిద్దిపేట బల్దియా ఇటీవల స్వచ్ఛ పురస్కారం అందుకున్న నేపథ్యంలో ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులను హరీశ్‌రావు సత్కరించి.. వస్త్రాలను అందజేశారు.

# పండుగ పూట విషాదం

**జిల్లాలో ఆటోను ఢీకొట్టిన కారు**
**అక్కడికక్కడే నలుగురి మృతి**
**పలువురికి తీవ్రగాయాలు**

**మహబూబాబాద్, జనవరి 14:** మహబూబాబాద్ జిల్లాలో భోగి పండుగ నాడు విషాదం చోటు చేసుకుంది. ఆదివారం జిల్లాలోని కంబాలపల్లి శివారు అటవీశాఖ అర్బన్ పార్కు సమీపంలో గూడూరు వైపు వెళ్తున్న ఆటోను మహబూబాబాద్‌కు వస్తున్న కారు ఎదురుగా ఢీకొనడంతో ఆటోలో ప్రయాణిస్తున్న డ్రైవర్ ఇస్లావత్ శ్రీను(35)తో పాటు ఆయన తల్లి పాప(60), కుమారుడు రిత్విక్(4), కుమార్తె రిత్విక(2) అక్కడికక్కడే మృతి చెందాడు. శ్రీను అత్త మాలోతు శాంతి, బావమరిది సర్దార్ తీవ్రంగా గాయపడ్డారు. వీరితో పాటు కారులో ప్రయాణిస్తున్న ఐదుగురికి స్వల్పంగా గాయాలయ్యాయి. గూడూరు మండలం చిన్న ఎల్లాపురం ఆమూ తండాకు చెందిన ఆటో డ్రైవర్ ఇస్లావత్ శ్రీను భార్య కొవిడ్‌తో గతంలో మృతిచెందగా, సొంతంగా ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గుంజేడు ప్రాంతంలో యానిమల్ ట్రాకర్‌గా పనిచేస్తున్నాడు. కాగా, శ్రీనివాస్ తల్లి, ఇద్దరు పిల్లలు, అత్త, బావమరిదిని తీసుకొని ఈ నెల 13న సొంత ఆటోలో నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ సమీపాన ఉన్న బుడియాబాపు గుడికి తనతోపాటు తన కుమారుడి తలనీలాలు ఇవ్వడానికి వెళ్లాడు. ఆదివారం తిరుగు ప్రయాణంలో మహబూబాబాద్ జిల్లా 365 జాతీయ రహదారిపై కంబాలపల్లి అర్బన్ పార్కు వద్ద ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదంలో నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. కాగా, కొత్తగూడ మండలం గుంజేడు ముసలమ్మగుడికి నలుగురు మిత్రులతో వెళ్లి తిరిగి వస్తున్న మహబూబాబాద్ మండలం మల్యాల పీహెచ్‌సీ డాక్టర్ బాదావత్ తిరుపతితో పాటు కురవి మండలానికి చెందిన గుగులోత్ ప్రవీణ్, మాలోత్ భరత్, మహేష్, వసంత్‌లు కూడా గాయపడ్డారు. కారు నడిపింది డాక్టర్ తిరుపతి అని పోలీసులు తెలిపారు. మృతదేహాలను మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించి మార్చురీలో భద్రపరిచారు. గాయ పడిన వారిని ఏరియా ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం జాయిన్ చేశారు.

## బోడుప్పల్ రామాలయం నుండి ఆహ్వానం



బోడుప్పల్, జనవరి 14 (వాయిస్ టుడే) : రామ జన్మ భూమిలో ఈ నెల 22వ తారీఖున నిర్మిస్తున్న నూతన మందిరంలో శ్రీ రాముని నూతన విగ్రహ ప్రాణప్రతిష్ఠ గవించబడుతున్న శుభ సందర్భంగా బోడుప్పల్ 7వ వార్డ్ రామాలయంలో ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమం జరుపును. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 5%ష్ట్ర% డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి ని ఆహ్వానిచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముత్యం రెడ్డి, పవన్ కులకర్ణి, జగర్త్ సింగ్, వీరదాస్ పాల్గొన్నారు.



## కనుల పండుగగా గోదాదేవి కళ్యాణ మహోత్సవం

**పట్టు వస్త్రాలు సమర్పించిన మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మున్సిపల్ చైర్మన్ కొండల్ రెడ్డి**

ఘట్కేసర్, జనవరి 14 (వాయిస్ టుడే) : పోచారం మున్సిపల్ పరిధిలోని యంనం పెట్ బునీల సమేత రంగనాయక స్వామి వెంకటేశ్వర స్వామి ఆలయంలో గోదాదేవి కళ్యాణమహోత్సవంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, పాల్గొని స్వామి వారికీ పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగింది. అనంతరం అన్నదానం కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోచారం మున్సిపల్ చైర్మన్ కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ రెడ్యానాయక్, కౌన్సిలర్లు, నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## వాసుదేవ ఆశ్రమంలో ఘనంగా గోదాదేవి కళ్యాణం

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (జనవరి 14) : సూరారం కాలనీలోని వాసుదేవాశ్రమంలో గోదాదేవి రంగనాథ స్వాముల కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ పూజారి సింహాచలం గీత శ్రీధరాచార్యుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో వేదపండితులు సంజీవాచార్యులు, కార్తీకాచార్యుల వేదమంత్రాలతో కన్నులపండువగా జరిగింది. గోదాదేవి, రంగనాథ స్వాముల ఎదుర్కోలుతో ప్రారంభమై కంకణాధారణ, జిలకర బెల్లం, మాంగళ్యధారణ, తలంబ్రాల ఘట్టాలతో కళ్యాణం కడురమణీయంగా సాగింది. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త బ్రహ్మానంద రావు ఒకులాదేవి, శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్, రేఖాజ్యోతి, పద్మావతి, రామకృష్ణ, రామయ్య, సక్కుబాయి, వెంకటేశ్వరరావు, ప్రమీల, హైమ శివభాస్కర్, హరిరాఘవేంద్ర, గడ్డం రాంబాబు, సుబ్రహ్మణ్య స్వామి తదితరులతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## భోగి సందర్భంగా గాలి పటాలు ఎగురవేసిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (జనవరి 14) : భోగి పండుగను పురస్కరించుకొని ఈరోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం శంభీపూర్ కార్యాలయం వద్ద గాలి పటాలు ఎగురవేసిన ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ జి. సురేష్ రెడ్డి, గాజులరామారం డివిజన్ పార్టీ అధ్యక్షులు విజయ్ రామ్ రెడ్డి, నాయకులు చంద్రగిరి సతీష్, అజయ్ గుప్త , పార్టీ కుటుంబ సభ్యులు, ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పతంగులు పంపిణీ చేసిన అజారుద్దీన్



జూబ్లీహిల్స్ జనవరి 14 (వాయిస్ టుడే) పతంగులను పంపిణీ చేసిన మాజీ ఎంపీ మాజీ భారత క్రికెట్ టీం కెప్టెన్ మహమ్మద్ అజారుద్దీన్ సంక్రాత్రి పండుగ సందర్భంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్లోని యువకులకు పతంగులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సిఎన్ రెడ్డి .అసదుద్దీన్ .పైముద్దీన్ మన్సూర్ .షరీఫ్ ఇక్బాల్.సాబీర్ లక్ష్మణ్. అహ్మద్ సంజీవ అడవయ్య లింగం .భాస్కర్.ఇతర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## కబ్జాదారులపై చట్టప్రకారం చర్యలు తీసుకొని, గ్రీన్ బెల్టు ఏరియాను పార్కుగా అభివృద్ధి చేయాలి

**అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి**

శేరిలింగంపల్లి డిసెంబర్ 14వాయిస్ టుడే ప్రతినిధి : కబ్జాదారులు రాబందుల్లా హుడా లేఅవుట్ లో ఉన్న గ్రీన్ బెల్ట్ పై పడ్డా రు.జెసిబీలు పెట్టి స్వైరవిహారం చేశా రు. గూండాలంతా ఓల్డ్ సిటీనుండి వచ్చి స్థానికులను భయ భ్రాంతుల కు గురిచేస్తూ బాజాప్తా బ్లూషీట్స్ ఫిక్స్ చేసి, పేరు,ఫోన్ నెంబర్ రాసి అధికారులకు,ఓ హెచ్చరిక జారీ చేసి, మార్కెట్లో అమ్మకానికి పెట్టా రు.గెలిచినోళ్లు, ఓడినోళ్లు,సంఘా లు అన్నీ వారిని ఏమీ చేయ లేకపో యారు. కారణం అప్పటి,ఇప్పటి ఎమ్మెల్యే అండదండలు పుష్కలంగా ఉండడమేననే వార్తలు షికార్లుచే స్తున్నయ్.హుడాకాలనీ,చందానగర్లోని హుడా లేఅవుట్ పరిస్థితి ఇది.స్థా ని కుల ఫిర్యాదుతో 'జనంకోసం' స్థ లాన్ని సందర్శించి లేఅవుట్,డాక్యు మెంట్లను పరిశీలించి దానిని కబ్జాగా తేల్చి చందానగర్ సర్కిల్ 21 ఏసీపీ రాజ్ కుమార్ను ప్రశ్నించగా అది అక్ర మం గా కబ్జా చేశారని 2 రోజుల్లో తొ లగిస్తామని చావు కబురు చల్లగా చెప్పడం విశేషం.అధికారులు జీతా లు తీసుకొంటూ తమ విధులను తాము నిర్వహించడంలో ఇలా వైఫల్యం చెందడాన్ని 'జనం కోసం' తీవ్రంగా గర్హిస్తున్నది. వెంటనే కబ్జా లను తొలగించి,కబ్జాదారులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకొని,గ్రీన్ బెల్టు ఏరియాను పార్కుగా అభివృద్ధి చేయాలని 'జనం కోసం'అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కరరెడ్డి డిమాండ్ చేశారు.





## శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న మైనంపల్లి హనుమంతరావు

కంటోన్మెంట్, జనవరి 14 (వాయిస్ టుడే ప్రతినిధి) సికింద్రాబాద్ కంటోన్మెంట్ లోని న్యూ బోయిన్పల్లి లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన చివరి రోజు కళ్యాణ మహోత్సవానికి హాజరైన మల్కాజ్గిరి మాజీ శాసనసభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకుడు మైనంపల్లి హనుమంతరావు హాజరయ్యారు వారితో పాటు కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆనంద్ బాబు తదితరులు హాజరయ్యారు వీరిని ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా ఆహ్వానించి సత్కరించారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారిచే ప్రత్యేక పూజలు చేయించి వారికి స్వామివారి తీర్థప్రసాదాలను అందించారు అనంతరం ఈనీష్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గాలిపటాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మైనంపల్లి హనుమంతరావు స్థానిక పిల్లలకు గాలిపటాలను పంపిణీ చేశారు అనంతరం అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## ఎన్ ఎస్ యు ఐ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

కూకట్పల్లి : జనవరి 14(వాయిస్ టుడే) ఎన్ ఎస్ యు ఐ 2024 నూతన సంవత్సర క్యాలెండర్ను కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి బండి రమేష్, మూసాపేట డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ గోపిశెట్టి, రాఘవేందర్ ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ మిస్బా శనివారం క్యాలండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గ కార్యదర్శి సాత్విక్ గోనె మరియు ఎన్ ఎస్ యు ఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి సాయి కుమార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కావేటి నాగార్జున, మేడ్చల్ జిల్లా కార్యదర్శి వంశీ ముదిరాజ్, కూకట్పల్లి నియోజకవర్గ అధ్యక్షులు సాయితేజ ,శివ, అజయ్ పాల్గొన్నారు.



## పాపారాయుడు నగర్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

కూకట్పల్లి :జనవరి 14(వాయిస్ టుడే) భోగిమంటలతో సంక్రాంతి పండుగను ఆహ్వానిస్తూ కుకట్ పల్లి 121 డివిజన్ లోని పాపారాయుడు నగర్ లో ఆదివారం భోగి మంటలు వేసి పండుగ వేడుకలు అంగరంగ వైభోగంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి భాస్కర్ రెడ్డి అరుణ్ రావు తిరుపతి రావు రాజనర్సింహారెడ్డి సివి రావు భాస్కరరావు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ 5 లక్షల సాయం



పెద్దపల్లి జిల్లా: జనవరి. 14 (వాయిస్ టుడే) గోదావరిఖని: 46వ డివిజన్ కార్పొరేటర్ పాతపల్లి లక్ష్మీ ఎల్లయ్య యాదవ్ విజ్ఞప్తితో పారిశుద్ధ్య కార్మికుడు డి కుటుంబానికి 5 లక్షల చెక్కు అందజేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ స్థానిక నగరపాలక సంస్థలో పరిశుద్ధ విభాగంలో పనిచేసే 46వ డివిజన్ కాకతీయ నగర్ కు చెందిన కార్మికుడు ఐలా సందీప్ కుమార్ గత సంవత్సరం కిందట విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందాడు 46వ డివిజన్ కార్పొరేటర్ పాతపల్లి లక్ష్మీ ఎల్లయ్య విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చొరవతో పారిశుద్ధ కార్మికుడు ఐలా సందీప్ కుమార్ వారి కుటుంబానికి భార్య ఐలా పావని చేతికి ఆదివారం రోజున రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సందీప్ కుమార్ కుటుంబానికి ఐదు లక్షల రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమం ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాకూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కల్వ లింగస్వామి ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి మాజీ కార్పొరేటర్ మారేల్లి రాజిరెడ్డి అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## డైయాలిసిస్ పేషెంట్ కు సాయం ..!



పెద్దపల్లి జిల్లా: జనవరి. 14 (వాయిస్ టుడే) గోదావరిఖని: నీడ పోస్ట్ కి స్పందించిన హృదయం విజయ్ సూర్య ఇన్ఫ్రా డెవోల్పర్స్. కిడ్నీలు చెడిపోయి మంచాన ఉన్న డైయాలిసిస్ పేషెంట్ కి నెలకు సరిపడా నిత్యావసర వస్తువుల పంపిణి కార్యక్రమం. 5ఇంక్లైన్ కు చెందిన నిరుపేద డయాలసిస్ పేషెంట్ నాజిస్ గత 6నెలలు గా డైయాలసిస్ చేయించుకుంటున్నారు. ఇతనికి భార్య ఇద్దరు చిన్న ఆడపిల్లలున్నారు. కుటుంబ పోషణ కీ డబ్బులు లేవు ఆర్థిక భారం పడింది. నీడ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు పల్లెర్ల రమేష్ గౌడ్ ద్వారా విషయం తెలుసుకున్న కందుకూరి సదానందం విజయ్ సూర్య డెవలపర్స్ సంస్థ ఆధ్వర్యంలో ఈ రోజున నెలకు సరిపడా నిత్యవసర వస్తువులు నాజిష్ కీ అందించడం జరిగింది. అతనికి త్వరలో ఆర్థిక సాయం కూడా అందిస్తామని విజయ్ సూర్య డెవల్పోర్స్ సంస్థ అధినేత మండల భాస్కర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దాత కందుకూరి సదానందం, కజంపురం శ్రవణ్, నీడ అధ్యక్షులు పల్లెర్ల రమేష్ గౌడ్, చిప్పకూర్తి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కలిసి భోగి శుభాకాంక్షలు తెలిపిన ప్రజలు

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (జనవరి 14) : ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు ని జిల్లా పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజాప్రతినిధులు, ప్రజలు, పార్టీ శ్రేణులు ఈరోజు శంభీపూర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి భోగి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
సోమవారం, 15 జనవరి, 2024

# చైనా మంజా నిషేదం...!

**సి పి. రెమా రాజేశ్వరి..**

**నిబంధనలకు విరుద్ధంగా ఎవరి ప్రవర్తించిన ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు: సీపీ రామగుండం**



పెద్దపల్లి జిల్లా: జనవరి 14 (వాయిస్ టుడే) గోదావరిఖని: రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో చైనా మాంజ పై నిషేధం. ఎవరైనా చైనా మంజా అమ్మిన, దాని వలన ఎవరికైనా ప్రమాదం జరిగిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని సీపీ హెచ్చరించారు. సంక్రాంతి సందర్భంగా చైనా మాంజ ఎక్కువగా విక్రయించే దుకాణాల పై అధికారులు తనిఖీ లు నిర్వహించడం జరుగుతుందని రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి ఐపీఎస్.,(డిఐజి) ఒక ప్రకటన లో తెలిపారు. చైనా మాంజ వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, చైనా మాంజను ఉపయోగించే గాలి పటాలు ఎగురవేసే క్రమంలో ఎన్నో పక్షులు, సాధారణ ప్రజలు ప్రమాదానికి గురవుతారు. అదేక్రమంలో గాలిపటాలు ఎగురవేసే వ్యక్తులు కూడ ప్రమాదానికి గురైన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఈ నేపథ్యంలో చైనా మంజా నిషేదించం అని సీపీ తెలిపారు. చైనా మాంజాపై రాష్ట్ర ప్రభుత్వం నిషేధం విధించింది. పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 ప్రకారం అమ్మినా, కొనుగోలు చేసినా నేరమే. చైనా మాంజాను అమ్మితే ఏడేళ్ల జైలు, రూ.10 వేల జరిమానా కూడా వుంటుంది అని తెలిపారు.

## అన్నదానాన్ని ప్రారంభించిన ఎస్ఐ సాయి బాబు

**వీరన్న సన్నిధిలో మేరు సంఘం అన్నదానం**



భీమదేవరపల్లి జనవరి 14 (వాయిస్ టుడే )తెలంగాణలో ప్రసిద్ధి చెందిన మండలంలోని కొత్త కొండ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలలో పురస్కరించుకొని మేరూ సంఘం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తుల గాను మండలంలోని మేరు సంఘం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ప్రారంభించారు. అన్నదాన కార్యక్రమం బ్రహ్మోత్సవాల్లో మూడు రోజులు ఉంటుందన్నారు స్థానిక ఎస్సై సాయి బాబు అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎల్ భాస్కర్, ఎంపిఓ నాగరాజు , మాజీ చైర్మన్ మాడిశెట్టి కుమారస్వామి ,కార్యనిర్వాణా అధికారి పి కిషన్ రావు, సర్పంచ్ దూడల ప్రమీల సంపత్ ,ఎంపీటీసీ వై రాజమణి శ్రీనివాస్, మేరు కుల సంఘం మండల అధ్యక్షులు తాళ్ల శ్రీనివాస్ , కార్యదర్శి నోముల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## బద్దిపల్లి గ్రామంలో ముగ్గుల పోటీలు

కరీంనగర్, జనవరి 14 (వాయిస్ టుడే): కొత్తపల్లి మండలం బద్దిపల్లి గ్రామంలోని స్వయంభు శ్రీ అలివేలు మంగ లక్ష్మీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని కమిటీ చైర్మన్ ఉప్పు తిరుపతి ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ ఫౌండేషన్ సహకారంతో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీల్లో ప్రథమ బహుమతి 1గ్రా. గోల్డ్ కాయిన్ ఆరేపల్లి రీనా, సెకండ్ ప్రైస్ 10గ్రా. వెండి పాత్ర మాచర్ల ఝాన్సీ, థర్డ్ ప్రైస్ 8 గ్రా. వెండి పాత్ర రాచమల్ల అర్చన గెలుపొందారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాచమల్ల మధు, ఉపసర్పంచ్ రాచమల్ల మనోజ్, మాజీ ఎంపీటీసీ ఉప్పు శ్రీనివాస్, ఏఎంసీ వైస్ చైర్మన్ ఉప్పు రాజశేఖర్, పోరెడ్డి నరేందర్,తాంద్ర రాజు తదితరులు పాల్గొన్నారు.



## దేవస్థానంలో కోడెను సమర్పించుకున్న భక్తుడు రాజేశ్వరరావు

**మంత్రి పొన్నం గెలుపుతో మొక్కులు సమర్పించుకున్న భక్తుడు రాజేశ్వరరావు**

భీమదేవరపల్లి జనవరి 14 (వాయిస్ టుడే )గత శాసనసభ ఎన్నికల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ గెలవాలని కొత్తకొండ వీరన్నకు అక్కన్నపేట మండలం కేశవాపూర్ గ్రామానికి చెందిన ముత్తినేని రాజేశ్వరరావు పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ శాసనసభ్యులు గెలవడమే కాక మంత్రిగా బాధ్యతలు స్వీకరించడంతో సంతోషంగా కొత్తకొండ వీరభద్ర స్వామికి మొక్కిన విధంగా కుటుంబ సభ్యులతో భోగి రోజు హాజరై ప్రత్యేక పూజలునిర్వహించి కోడెను సమర్పించుకున్నాడు. ఆదివారం భోగి ఉత్సవాలలో హాజరైన రాజేశ్వరరావు కుటుంబ సభ్యులతో పాటు కాంగ్రెస్ నాయకులు కొత్త కొండ వీరభద్ర స్వామి కి మొక్కిన విధంగా కోడెను సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్మానాధికారి పి కిషన్ రావు దేవస్థానం మాజీ చైర్మన్లు పిడిశెట్టి కనకయ్య ,కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా, చాడ సత్యనారాయణ రెడ్డి, గుర్రాల మహేందర్రెడ్డి ,ఒద్దుల సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు,.

# ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి ఉత్సవాలు





**....సంక్రాంతి పండుగకు ప్రత్యేక విశిష్టత**

**...వనవాసి కళ్యాణ పరిషత్**

**క్షేత్ర సంఘటన మంత్రి తాడేపల్లి శివరామకృష్ణ**

కరీంనగర్ జనవరి 14(వాయిస్ టుడే)రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కరీనగర్ శాఖ ఆధ్వర్యంలో సంక్రాంతి ఉత్సవాలు పట్టణంలోని వైశ్య భవన్లో ఘనంగా జరిగాయి. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన వనవాసి కళ్యాణ పరిషత్ క్షేత్ర సంఘటన మంత్రి తాడేపల్లి శివరామకృష్ణ మాట్లాడుతూ సంక్రాంతి పండుగను దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో విభిన్నమైన సాంప్రదాయాలతో జరుపుకుంటారని, సంక్రాంతి పండుగకు ఓ ప్రత్యేక విశిష్టత ఉందని, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ జరుపుకునే 6 పండగలలో మకర సంక్రాంతి కూడా ఒకటన్నారు. ప్రకృతిని అనుసరించి జరుపుకునే పండుగ సంక్రాంతి అని , సూర్యుడు ప్రతినెల ఒక్కొక్క రాశిలోకి ప్రవేశిస్తాడు ఈ మాసంలో మకర రాశిలోకి ప్రవేశిస్తాడు కాబట్టి మకర సంక్రాంతి అనే పేరు వచ్చిందని తెలిపారు. సంక్రాంతి నుండి రాత్రికాలం తగ్గి పగటి కాలం పెరుగుతుందన్నారు. అజ్ఞానం నుండి జ్ఞానం వైపు సమాజం పయనిస్తుందని భావించాలన్నారు .భీష్మ పితామహుడు ఉత్తరాయణ కాలం వరకు వీక్షించి ఇచ్ఛాపూర్వక మరణం పొందడం జరుగుతుందని, . అందుకే ఈ కాలాన్ని పుణ్యకాలం అంటారని తెలిపారు. ముఖ్యంగా ఇది రైతుల పండగ, ఈ రోజున నువ్వులు బెల్లముతో కలిపిన ప్రసాదాన్ని స్వీకరిస్తారని, బెల్లం నుండి నువ్వులను ఏ విధంగా నైతే విడదీయలేమో సమాజములో ఉండే మనుషులందరూ కూడా కుల,ధనిక, పేద బేధాలను వదిలిపెట్టి సామాజిక సమరసత తో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. ఇట్టి కార్యక్రమంలో ప్రియా మిల్క్ ప్రొడక్ట్ ఎం.డి ఏన్ .రామ్మోహన్ రావు, ఆర్ఎస్ఎస్ బాధ్యులు హనుమాన్ల శ్రీనివాస్ రెడ్డి, సి ఏ నిరంజనా చారి, ఎలగందుల సత్యనారాయణ , బూర్ల దక్షిణామూర్తి , సందీప్ జి, గీకురి శ్రీనివాస్ జి , తడగొప్పుల శంకరయ్య జి , తదితరులు పాల్గొన్నారు.



## ముగ్గుల పోటీలు మహిళల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితిస్తాయి

**వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుద్దెనపల్లిలో పెద్ద ఎత్తున ముగ్గుల పోటీలు...**

**రాజశేఖర్ ను అభినందించిన ఎస్సై జన్ను ఆరోగ్యం..**

సైదాపూర్(వాయిస్ టుడే ):ముగ్గుల పోటీలు మహిళల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితిస్తాయని,సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఎస్సై జన్ను ఆరోగ్యం తెలిపారు.కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం దుద్దెనపల్లి గ్రామంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మణికంఠ మోడ్రన్ రైస్ మిల్ నిర్వాకుడు ఉడిగె విజయ రాజశేఖర్ సహకారంతో నిర్వహించిన ముగ్గుల పోటీల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సై జన్ను ఆరోగ్యం హాజరై మాట్లాడారు.మహిళలు వేసిన ముగ్గులు సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా, ముగ్గులు ఆలోచింపజేసే విధంగా ఉన్నాయని అభినందించారు. యువకులు ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో మరెన్నో చేయాలని వారిని అభినందించారు.సామాజిక సేవలో యువత భాగస్వామ్యం అయినప్పుడే ఆ గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఎస్ఐ పేర్కొన్నారు.ముగ్గుల పోటీలో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి 2016,ద్వితీయ బహుమతి 1016,తృతీయ బహుమతి 516లు ఎస్సై చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఎస్సై ఆరోగ్యంను,రైస్ మిల్ యజమాని ఉడిగే విజయ రాజశేఖర్ లను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాటిపల్లి యుగంధర్ రెడ్డి,ఉపసర్పంచ్ హరీష్ పటేల్, వార్డు సభ్యుడు తాళ్లపల్లి వెంకన్న, వాకర్స్ అసోసియేషన్ కోఆర్డినేటర్ వేముల శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు కోడం కిషన్, ఉపాధ్యక్షులు కొల్ల మహేందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి చందా వెంకటేష్,కోశాధికారి నెమలికొండ సురేష్ తదితరులు పెద్ద ఎత్తున హాజరై ముగ్గులను తిలకించారు.

## సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన కలెక్టర్ ప్రియాంక అలా




(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి14): జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు భోగ, భాగ్యాలతో, సిరి సంపదలతో, ఆయురారోగ్యాలతో, ఆనందంగా జీవించాలని ఆమె ఆకాంక్షించారు. ఈ సంక్రాతి ప్రతి కుటుంబంలో నూతన కాంతులు నింపాలని, ప్రతి ఇంటా భోగభాగ్యాలను నింపాలని, ఇంటిల్లిపాది పండుగను ఎంతో ఆనందంగా, సంతోషంగా జరుపుకోవాలని చెప్పారు.

## గడపగడపకు అయోధ్య రామయ్య అక్షింతల పంపిణీ



కరీంనగర్ జనవరి 14(వాయిస్ టుడే)శంకరపట్నం మండలం గద్దపాకలో అయోధ్య రామయ్య అక్షింతలను గడపగడపకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళలు మంగళహారతులతో స్వాగతం పలుకుతూ ఆ యొక్క రాములవారి గుడి నమూనా చిత్రపటాన్ని మరియు అక్షింతలను దైవ భక్తితో స్వీకరించారు. ఈనెల 22వ తేదీన అయోధ్యలో ప్రాణ ప్రతిష్ట సమయానికి అందరూ కూడా తమ ఇంటి వద్ద 5 దీపాలు వెలిగించి భక్తిశ్రద్ధలతో ఆ యొక్క కార్యక్రమాన్ని వీక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ తీర్థ క్షేత్ర ట్రస్ట్ జిల్లా బాధ్యులు అలివేలు సమ్మిరెడ్డి, పలకల రాజిరెడ్డి, జంగ జైపాల్ , ఆర్ఎస్ఎస్ బాధ్యులు ,హనుమాన్ దీక్ష సేవా సమితి సభ్యులు, ఫాలో శంకరయ్య ఇజిగిరి ఐలయ్య ,భూమా శ్రీనివాస్, చతురాల మల్లేశం, పైడిమల్ల అరవింద్, మాచర్ల వీరస్వామి ,విక్రమ్, జంగా సతీష్ ,నందికొండ మల్లారెడ్డి, రెడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా గోదా రంగనాథుల కళ్యాణం.

కాగజ్‌నగర్,జనవరి14, (వాయిస్ టుడే) : భోగి పండుగను పురస్కరించుకుని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని కాపువాడ,అర్ అర్ ఓ కాలనీ లోని శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి ఆలయంలో గోదా రంగనాథుల కళ్యాణం ఆదివారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ వేడుకలో సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు శివాని దంపతులు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పాల్వాయి రాజ్యలక్ష్మి,వేద పండితులు నరహరి శర్మ, ఆలయ అర్చకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# విలేకరులను విస్మరించొద్దు..

**పదేళ్ల స్వపరిపాలనలో విలేకర్లకు మొండిచేయి**

**ప్రభుత్వం మారినా తీరు మారేనా!?**

**ఉద్యమ కాలంలోనూ...**

**కరోనా కష్టకాలంలోని ముందున్న జర్నలిస్టులు**

కామారెడ్డి జిల్లా : జుక్కల్ నియోజకవర్గం ప్రతినిధి, పండరి పవర్, జనవరి 14 (వాయిస్ టుడే ) కామారెడ్డి జిల్లా : జుక్కల్ నియోజకవర్గం ప్రజల సమస్యలను నిరంతరం ప్రభుత్వం దృష్టికి తీసుకు రావాలన్న అవికేతిపరుల బాగోతాలు బయటకి తీయాలన్నా ప్రభుత్వ విధివిధానాలు జనంలోకి రావాలన్నా ఒకే ఒక ఆయుధం జర్నలిజం. అలాంటి జర్నలిజాన్నే వృత్తిగా సమ్ము కున్న వికసాక అవసరాలు విలేకరుల, సంక్షేమం పై ప్రజాప్రతినిధులు హామీలు నీటి మూటలుగానే మిగిలి పోతున్నాయి. స్థానికంగా ఎక్కడ ఏ వులన చోటుచేసుకున్నా పోలీసులతో పాటు ముందుండే ఆర్చుటెస్ట్ సాన్యకకంగా వెనుక బడే ఉంటున్నాడు. ప్రజాస్వామ్యంతో ఫోర్త్ ఎస్టేట్ గా పిలుడ బడే జర్నలిస్టులను కొందరు స్వార్థ రాజకీయ నాయకులు అధికారం కోసమో. ఆర్థిక లావాదేవీలకోసమో పావులుగా వాడుకున్న పరిస్థితులు మనం చూసే ఉన్నాలు విలేకరుల సంక్షేమం కోసం అధికారంలో ఉన్న పార్టీలు ఇచ్చిన హామీలూ చూసే ఉన్నాం. ప్రభుత్వాలు మారుతున్నాయేగాని ఏ ఒక్క విలేకరి జీవనంలో సూర్పులు మాత్రం చోటుచేసుకోలేదు. ఉవ్వెత్తున ఎగిసిన తెలంగాణ ఉద్యమం ముల్లోకి వెళ్లడమే కాదు ప్రజల మెదడులోకి వెళ్లేలా చేసి మీడియా తత్వ నితంగా తెలంగాణకు వలస పాలకుల నుండి విముక్తి లభిం చింది. కోవిక్ మహమ్మారి ప్రపంచ దేశాలను పణికిస్తున్న సమయంలోనూ విలేకరి తన ప్రాణాలను లెక్కచేయకుండా సామజిక భద్రతలో మొదటి ప్రాధాన్యత వహించారు. పరీక్ష స్వపరిపాలనలోనూ జర్నలిస్టుకు అప్పటి ప్రభుత్నం మొండిరేయ్ చూపించింది. కానీ బీఆర్ఎస్ 2023 ఎన్నికల మేనిఫెస్టోలో జర్నలిస్టులకు ఇంటి స్థలం, జీవిత భీమా వంటి పథకాలు ప్రకటించినప్పటికీ ఓటమి పాలైంది. పదేళ్ల నిరీక్షణు అనంతరం నేడు ప్రజల్లో మార్పుతేవడానికి కారణం



కూడా ఇదే పీడియా వాస్తవికతను కళ్ళకు కట్టినట్టుగా సామాన్యులకు చేరవేసే ఆయుధం మీడియా. ప్రస్తుతం అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం అయినా విలేకరుల సంక్షేమానికై చూపిస్తుందా!? లేదా పాఠకులు మాటనా పని తీరు మారకుండానే ఉంటుందా!? జీతం లేకుండా పనిచేసే పక్షిక వృత్తి జర్నలిజం అలాంటి పృత్తిని ఎంచుకున్న జర్నలిస్టుల సంక్షేమం కై జీవిత బీమా, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు వంటి వాటిపై రాష్ట్రంలోని స్థానిక నేతలు, ఎమ్మెల్యేలు, మంత్రులు ఏ మేరక ప్రత్యేక దృష్టి సారిస్తారో చూడాలి.

# సంస్కృతి, సంప్రదాయాల మేళవింపే సంక్రాంతి పర్వదినం

### కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు

### విజేతలకు బహుమతులు అందించి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : సంస్కృతి, సంప్రదాయాల మేళవింపే సంక్రాంతి పండుగ పర్వదినమని, భోగి, సంక్రాంతి, కనుమ పేరుతో మూడు రోజులపాటు నిర్వహించుకునే ఉత్సవాలు ప్రజల్లో కొత్త ఆలోచనలకూ, నూతన ఉత్తేజానికి నందిపలుకుతాయని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా పట్టణంలోని పాత కొత్తగూడెంలో యువజన సమాఖ్య నాయకుడు నిమ్మగడ్డ వికాస్ జ్ఞాపకార్థం ఆదివారం నిర్వహించిన ముగ్గులపోటీ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ ప్రస్తుతం అంతరించిపోతున్న సంప్రదాయాలను గుర్తు చేసి వాటిని భావితరాలని అందించేందుకు పండుగలు దోహద పడతాయని అన్నారు. దేశ సంస్కృతి, సంప్రదాయాలకు నిలయంగా ఉన్న పండుగలలో సంక్రాంతి పండుగ అతి ముఖ్యమైనదని, దేశంలో విభిన్న మతాల, విభిన్న కులాలు సంస్కృతిక రంగాలకు నిలయంగా ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా మన దేశంలో ఉన్నాయని అన్నారు. మన పాత సంప్రదాయాలు కనుమరుగు కాకుండా చూసుకోవాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు. కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధి, సమస్యల పరిస్కారం భాద్యతలను ప్రజలు అప్పగించారని, వారి ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా నియోజకవర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేస్తానని పునరుద్ఘాటించారు.

### ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి చేసి చూపెడతా

ప్రజలు అప్పగించిన భాద్యతను సమర్ధవంతగా నిర్వహిస్తానని, వారి ఆకాంక్షలకు అభివృద్ధి చేసి చూపెడతానని, సమస్యలకు శ్వాశ్వత పరిస్కారం చూపుతానని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణంలోని కూలీలైన్, చుంచుపల్లి మండలంలోని గరిమెళ్ళపాడు గ్రామాలను సందర్శించిన ఆదివారం సందర్భంగా స్థానికులు కూనంనేనిని శాలువాలు, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్గంగా ఏర్పాటైన సన్మాన సభల్లో కూనంనేని మాట్లాడుతూ ప్రణాళికాబద్ధంగా అభివుద్ధివైపు అడుగులు వేస్తున్నామని అన్నారు. నియోజకవర్గానికి పెద్దమొత్తంలో నిధులు రాబట్టేందుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తానని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న గ్యారంటీ పథకాలు ప్రతి ఇంటికి చేరవేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, కంచర్ల జమలయ్య, కే రత్నకుమారి, ఎస్ కే ఫహీమ్, కిలారు ప్రసాద్, రామారావు, పుట్టి భాగ్యలక్ష్మి, షహీన్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్‌లో బహుమతులు అందజేత



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా: నవాబుపేట్ మండలం యన్మంగండ్ల గ్రామం లో సంక్రాత్రి పండుగను పురస్కరించుకొని ఆదివారం కీర్తిశేషులు కొల్లూరి సత్యనారాయణ తమ్ముడు కొల్లూరి జనార్ధన్ అన్న జ్ఞాపకార్థకం పురస్కరించుకొని గ్రామస్థాయి క్రికెట్ టోర్నమెంట్ గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు ఇలాగే ప్రతి ఏడాది టోర్నమెంటును రాబోయే రోజుల్లో మరెన్నో జరుపుకోవాలని లక్ష్మయ్య మాట్లాడుతూ క్రికెట్ టోర్నమెంటులో పాల్గొన్న ప్రతి ఒక్క యువకునికి పేరుపేరునా సంక్రాత్రి పండగ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమానికి గ్రామస్తులు లక్ష్మయ్య, రంజిత్ కుమార్ గౌడ్, రఘువీర్ , జహీర్ అత్తర్ , ఎజాస్, నజురుద్దీన్, జమీల్, నజీవుద్దీన్ ఖదీర్, కొనింటి రఘు , క్రికెట్ టోర్నమెంట్ అసోసియేషన్ నెంబర్స్ పాల్గొన్నారు.



## వన దుర్గ భవాని మాతను దర్శించుకున్న నూతన ప్రెస్ క్లబ్ సభ్యులు

మెదక్ జనవరి 14 (వాయిస్ టుడే ప్రతినిధి) ఆదివారం రోజున నూతనంగా ఏర్పాటైన వన దుర్గ భవాని మాత ప్రెస్ క్లబ్ సభ్యులు రిజిస్ట్రేషన్ పూర్తిచేసుకుని ఆ పత్రాన్ని అమ్మవారి దగ్గరికి తీసుకెళ్లి ప్రత్యేక పూజలు చేయించి దర్శించుకున్నారు. పండితులు మంత్రోత్సవాల మధ్య ప్రత్యేక పూజలు పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మ్యాకల రాజు , ఉపాధ్యక్షులు చిన్న వెంకల జయరాజు , జనరల్ సెక్రటరీ ఆకుల యాదగిరి,జాయింట్ సెక్రెటరీ దండోల్ల సామయ్య , ట్రెజరర్ దేవులపల్లి ఆంజనేయులు, క్లబ్ సభ్యులు పద్మ బిక్షపతి, సుధాకర్ తదితరులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు .



## వేములపల్లిలో డయాగ్నస్టిక్ సెంటర్ ప్రారంభించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ ప్రతినిధి జనవరి 14 ( వాయిస్ టుడే) వేములపల్లి మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ ఎదురుగా హరిత డయాగ్నొస్టిక్ సెంటర్ ను మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆదివారం ప్రారంభించారు. హరిత డయాగ్నొస్టిక్ సెంటర్లో రక్త పరీక్షలు మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, షుగరు ,కామెర్లు,వీర్యం , రక్త కణాలు, కోవిడ్ టెస్ట్, వంటి పలురకాల రక్త పరీక్షలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పుట్టల సునీత కృపయ్య , డిసిసి ఉపాధ్యక్షులు రావు ఎల్లారెడ్డి, మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి, ప్రోపరేటర్ సిహెచ్ బాలరాజు, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టల కృపయ్య , చల్లా బిక్షం, పెద్ద బోయిన శ్రీనివాస్, గొడ్డేటి సైదులు, మాజీ సర్పంచ్ జడ రాములు యాదవ్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పుట్టల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ నాగవల్లి మధు, గ్రామ శాఖ అధ్యక్షుడు పుట్టల పెద్ద వెంకన్న, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు బొంగార్ల వినోద్, మండల యూత్ అధ్యక్షుడు పెదమం వెంకన్న, మాతంగి చంటి, కాంగ్రెస్ నాయకులు, బి ఎల్ అర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు

## ఈ సంక్రాంతి ప్రజల జీవితాల్లో నూతన ఉత్సహాన్ని నింపాలి

### - ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కూనంనేని





భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : రాష్ట్ర, జిల్లా ప్రజలకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవంలో వారు మాట్లాడుతూ ధాన్యం ఇంటికి చేరిన వేళ బందు మిత్రులతో, పశుపక్షాదులతో సంతోషంగా జరుపుకునే పండుగ సంక్రాంతి అని అన్నారు. రాష్ట్రంలో ఉన్న పేద, బడుగు, అట్టడుగు వర్గాల సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో ప్రస్తుత ప్రభుత్వం ముందుకు తీసుకెళుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అందరి ముంగిళ్ళలో సంక్రాంతి శోభా వెల్లివిరియాలని, సంక్రాంతి అందరికి ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.


## రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి,జననీ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- తెలంగాణ సాంప్రదాయ పండుగలో భాగంగా సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మహిళలు ముగ్గులు వేయడం ఎంతో సంతోషదాయకమని రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి,జననీ ఫౌండేషన్ చైర్మన్ పడమటి జగన్మోహన్ రెడ్డి అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి,జననీ ఫౌండేషన్ సౌజన్యంతో భువనగిరి పట్టణం, హౌసింగ్ బోర్డ్ కాలనీలో సంక్రాంతి పండుగ సందర్భంగా, ముత్యాలముగ్గు పోటీలు నిర్వహించనైనది. ఈ పోటీలలో మొదటి బహుమతి పి. శోభ, రెండవ బహుమతి మల్లేశ్వరి, మూడో బహుమతి ఆర్.భార్గవి, పోటీలో పాల్గొన్న 40 మందికి కన్సోలేషన్ బహుమతులు పడమటి జగన్మోహన్ రెడ్డి, చేతుల మీదుగా బహుకరించనైనది. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ కార్యదర్శి పలుగుల అగేశ్వరరావు, అసిస్టెంట్ గవర్నర్ చెన్న లక్ష్మణ్,మాజీ అధ్యక్షులు శెట్టి బాలయ్య యాదవ్, గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి, బండారు శ్రీనివాసరావు, కోశాధికారి నేమూరు అశోక్ కుమార్ గౌడ్, క్లబ్ డైరెక్టర్స్ కూచిపూడి సత్యనారాయణ రెడ్డి,ఇటుక్యాల దేవేంద్రాచారి, భోగ హరికృష్ణ మరియు పడమటి పాండురంగారెడ్డి, జనని ఫౌండేషన్ సభ్యులు ఉడుత భాస్కర్, మల్యాల వేణుమాధవ్, ఏనుగు మల్లారెడ్డి న్యాయ నిర్ణేతలుగా పడమటి అనురాధ, వైజయంతి, ఇందిర మరియు మహిళా మణులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగ గోదాదేవి కల్యాణం....

దోమకోండ జనవరి14 వాయిస్ టుడే: కామారెడ్డి జిల్లా దోమకొండ. దోమకొండ లోని లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో ఆదివారం గోదాదేవి రంగనాయకుల కళ్యాణం నిర్వహించారు. కళ్యాణం లో జెడ్పిటిసి తిరుమల్ గౌడ్ , సర్పంచి నల్లపు అంజలి శ్రీనివాస్, సీడీసీ చైర్మన్ ఐరేణి నరసయ్య, ఎంపీటీసీ నిమ్మ శంకర్, ఆలయ కమిటీ చైర్మన్ లింగ రాజేందర్, కమిటీ సభ్యులు పాల్గొని, స్వామివారికి అక్షింతలు వేశారు. అనంతరం ఆలయ ఆవరణలో అన్నదానం చేశారు. పెద్ద ఎత్తున తరలివచ్చారు. కార్యక్రమంలో గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు పత్రం అందజేత

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా: నవాబుపేట మండలంలోని ఇప్పటూర్ గ్రామం చౌటపల్లి కి చెందిన దుబ్బ చెంద్రయ్య కుమారుడు అయిన దుబ్బ వంశి ఆపరేషన్ కొరకు అవసరమైన డబ్బుల కోసం ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి ని కలిసి రూ.7 లక్షలు ఆర్థిక సహాయం మంజూరు చేయించారు. ఇందుకు సంబంధించిన లోన్ కాఫీని దుబ్బ చెంద్రయ్య కి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉప-సర్పంచ్ దుబ్బ రవికిరణ్ మరియు కాంగ్రెస్ నాయకులు నరేష్ చారి,నర్సిములు,గోవు నర్సిములు,రాజపురం నర్సిములు, రామంజి, యాదయ్య, మల్లేష్ గౌడ్,వార్డ్ మెంబర్ అంజనేయులు, మహిళ ఆద్యక్షురాలు స్వాతి, గౌసియ బేగం ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. బాధితుని కుటుంబ సభ్యులు జడ్చర్ల ఎమ్మేల్యే అనిరుద్ రెడ్డి ప్రత్యేకించి కృతజ్ఞతలు తెలిపారు.





## తూప్రాన్ హల్ది వాగ్‌లో నీటిని కాపాడాలి

### మీడియాతో రైతుల అవేదన

### ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించాలి

మెదక్ తూప్రాన్ జనవరి 14 వాయిస్ టుడే ప్రతినిధి :- మెదక్ జిల్లా గజ్వేల్ నియోజకవర్గం తూప్రాన్ మండలం ఇస్లాంపూర్ గ్రామ శివారులో ప్రవహిస్తున్న హల్ది వాగు సమీపంలో గల కొన్ని వందల ఎకరాల భూమి సాగులో ఉన్నది. ఈ వాగులోని నీటిపై ఆధారపడిన రైతులు పంట పొలాలలో వరి నాట్లు వేసుకొని వ్యవసాయం కొనసాగిస్తున్నారు. అయితే ఇది వర్షాకాలం సీజన్ కానందున వాగు సమీప ప్రాంతంలో ఉన్న ఒక ప్రైవేట్ భయ్యార్ కంపెనీవారు 10 హెచ్.పి, 15 హెచ్ పీ. మోటార్ల ద్వారా కమర్షియల్ గా నీటిని అక్రమంగా తోడుకుంటున్నారని వాగుకు అనుకొని ఉన్న వ్యవసాయ రైతులు వారి ఆవేదనను వ్యక్తపరిచారు. యాసంగిలో వరినాటు పంటలను వేసుకొని ఉన్నందున ఈ పంట పొలాలకు నీటి కొరత ఏర్పడి వరి పంట చివరి దశకు రాకుండానే నీళ్లు లేక ఎండిపోయే ప్రమాదం ఉందని తీవ్ర ఇబ్బందులకు గురవుతామని ఈ నీటిని అక్రమంగా తోడేస్తున్న ప్రైవేటు కంపెనీని తక్షణమే నిలువరించాలని లేనిపక్షంలో నీరు పూర్తిగా అడుగంటిపోయి వేసిన వరి పంటలు పూర్తిగా నాశనం అవుతాయని భావిస్తూ ఇరిగేషన్ మరియు సంబంధిత ప్రభుత్వ అధికారులు ఈ అక్రమ నీటి చర్యలను తక్షణమే నిలుపుదల చేయాలని లేనిపక్షంలో రైతులు పూర్తిగా రోడ్లపైకి వచ్చి రాస్తారోకోలు ధర్నాలు చేపట్టడం జరుగుతుందని మీడియాతో వారి బాధను వెలిబుచ్చారు. ఈ మీడియా సమావేశంలో ఇస్లాంపూర్ సురేందర్ రెడ్డి, బి ఎన్. తిరుపతిరెడ్డి, బి ఎన్ వెంకటరామిరెడ్డి, కుమ్మరి నరసింహులు, గోపి రెడ్డి, కుమ్మరి మహేష్, కృష్ణారెడ్డి, రాజిరెడ్డి తదితర వ్యవసాయదారులు పాల్గొని వారి ఆవేదనను వెలిబుచ్చారు.

## పెద్ద రామ మందిరంలో పూజ కార్యక్రమంలో పాల్గొన్న అర్బన్ MLA ధన్ పాల్ సూర్యనారాయణ



ఈ రోజు నగరం లోని పెద్ద రామ మందిరంలో అర్బన్ MLA ధన్ పాల్ సూర్యనారాయణ పూజ కార్యక్రమాలు నిర్వహించారు మొదట రాములవారిని దర్శించుకొని పూజ కార్యక్రమం అనంతరం గోకల్ సేవ కార్యక్రమం నిర్వహించిన గోపూజ కార్యక్రమం లో పాల్గొని గోమాత ఆశీర్వాదం తీసుకున్నారు ఈ నెల 22 వ తేదీన అయోధ్య రామ మందిర పునః ప్రతిష్టపన కార్యక్రమం లో భాగంగా ప్రతి ఇంటి లో దీపావళి జరుపున్నంటే రామ జ్యోతులు వెలిగించాలని పిలుపునించారు అక్కడ జై శ్రీ రామ్ అని గోడల పైన కొన్ని చోట్ల MLA సూర్యనారాయణ రాసారు ఈ కార్యక్రమం జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ,ఇల్లేందుల ప్రభాకర్, మఠం పవన్, రాజు, శంకర్,గోకుల్ సేవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

## ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన చాకలి ఉదయ్ కుమార్‌కు తావు నాయక్ కౌన్సిలింగ్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఆత్మహత్య చేసుకోవడం నేరమని తల్లిదండ్రులు ఎప్పుడైనా పుత్రుల ఉన్నతిని కోరుకుంటారని, తల్లిదండ్రులు మందలించారని ఆత్మహత్య చేసుకోమన్నారు అని ఆత్మహత్య చేసుకోవద్దని కామారెడ్డి రైల్వే ఎస్సై తావు నాయక్ అన్నారు. వివరాల్లోకి వెళ్తే కామారెడ్డి జిల్లా బిబిపేట మండలం, జనగామ గ్రామానికి చెందిన సాకలి వినయ్ కుమార్ నరసింహులు వయసు 24 సంవత్సరాలు తనను తల్లిదండ్రులు మందలించారని ఆదివారం కామారెడ్డి రైల్వే స్టేషన్ పరిధిలో ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నిస్తున్న సమయంలో అతనిని గమనించిన రైల్వే పోలీసులు, ఆర్పిఎఫ్ పోలీసులు యువకుడ్ని కామారెడ్డి రైల్వే పోలీస్ స్టేషన్ కు తీసుకువస్తే తాను అతనికి కౌన్సెలింగ్ చేయడం జరిగిందన్నారు. అనంతరం యువకుడ్ని అతని తల్లిదండ్రులను పిలిపించి అప్పగించడం జరిగిందని రైల్వే ఎస్సై తావు నాయక్ తెలిపారు.





## కమనీయం.. గోదాదేవి కల్యాణం

### గోవింద నామస్మరణతో మార్మోగిన ఆలయ ప్రాంగణం

మెదక్ జనవరి 14 వాయిస్ టుడే ప్రతినిధి: ధనుర్మాసం పురస్కరించుకొని మెదక్ జిల్లా కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయంలో శ్రీ గోదా రంగనాథుల కల్యాణోత్సవాన్ని ఆదివారం కన్నుల పండువగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు భాష్యం మధుసూదనచార్యుల వేదమంత్రాల నడుమ వైభవంగా జరిగిన ఈ కల్యాణానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దాంతో గోవింద నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. కల్యాణం సందర్భంగా భక్తులు ఆలపించిన కీర్తనలు అలరించాయి. కల్యాణం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు ఇచ్చి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, కౌన్సిలర్ ఆర్కే శ్రీను, పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ చైర్మన్ బండ నరేందర్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ వేడుకల్లో ఆలయ కమిటీ సభ్యులు, నందిని శ్రీను, బద్రినాథ్, పురుషోత్తం, సకిలం శ్రీనివాస్, నగరం మల్లేశం, దేవేందర్ రెడ్డి, బాల్ రాజ్, గ్రామస్తులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## గోదా రంగనాయకుల కళ్యాణంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం రఘునాధపూర్ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఆదివారం జరిగిన శ్రీ గోదా రంగనాయకుల కళ్యాణంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కుటుంబ సమేతంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళ్యాణనికి వచ్చిన బీర్ల ఐలయ్య కి గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వేద పండితులు ఆశీర్వచనం అందజేశారు.




## ఘనంగా నిర్వహించిన లైన్స్ క్లబ్ అంతర్జాతీయ వ్యవస్థాపకుడు మెల్విన్ జోన్స్ జయంతి ఉత్సవాలు

మక్తల్ జనవరి 14 వాయిస్ టుడే ప్రతినిధి: నేడు లయన్స్ భవన్ నందు లైన్స్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు మెల్విన్ జోన్స్ గారి జయంతి సందర్భంగా లైన్ బి అంబదాస్ రావు అధ్యక్షతన లైన్ సత్యాంజనేయులు సెకండ్ వైస్ ప్రెసిడెంట్ గారి సహకారంతో చిత్రపటానికి పూలమాల సమర్పించి మరియు ప్రభుత్వాసుపత్రిలో బాలింతలకు బ్రెడ్ పండ్ల పంపిణీ చేయడం జరిగింది కార్యక్రమం ఉద్దేశించి Lion ఎస్ రమేష్ రావు రీజియన్ చైర్మన్ మాట్లాడుతూ మెల్విన్ జోన్స్ ఒక వ్యాపారవేత్త ఎంత సంపాదించిన జీవితంలో సంతృప్తి అనేది ఉండదు అని భావించి తాను సంపాదించిన దాంట్లో కొంత సమాజ సేవకు వినియోగించాలన్న ఆలోచనతో తనలాంటి కొంతమంది వ్యాపారస్తులు కలిసి సమాజసేవ చేయడం ప్రారంభించి చివరకు 7 జూన్ 1917 వ సంవత్సరంలో లైన్స్ క్లబ్ అంతర్జాతీయ సంస్థగా ఏర్పాటు కావడం జరిగింది ప్రస్తుతము ప్రపంచవ్యాప్తంగా 200 దేశాలలో 48 వేల క్లబ్బులతో 1.4 మిలియన్ల సభ్యులతో విస్తరించి ఉన్నది భారతదేశంలో 6,335 క్లబ్బులతో 2, 35,000 సభ్యులను కలిగి స్వచ్ఛందంగా అనేక సేవలను అందిస్తున్నది ఇట్టి కార్యక్రమంలో శ్రీమతి డాక్టర్ శరణ్య ప్రభుత్వ వైద్యులు, K. శ్రీనివాస్ డిస్ట్రిక్ట్ చైర్మన్ కర్ని స్వామి డిస్ట్రిక్ట్ చైర్మన్, DVచారి డిస్టిక్ చైర్ పర్సన్ పృథ్వీరాజ్ జాయింట్ సెక్రెటరీ ఆడం సత్యనారాయణ కట్ట వెంకటేష్ జి శరణప్ప కే రవికుమార్ గౌడ్ పాల్గొన్నారు.



## దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖతో చర్చించిన బీర్ల

### యాదాద్రి కొండపైకి ఆటోలు నడిపేందుకు త్వరలో పర్మిషన్

### ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- యాదాద్రి కొండపైకి త్వరలో ఆటోలు వెళ్ళేందుకు అనుమతి వస్తుందని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబులు అన్నారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య యాదాద్రిలో ఆటోలను కొండపైకి పంపించాలనే సంకల్పంతో పాటు,గతంలో దుద్దిళ్ల శ్రీధర్ బాబు కూడా కొండపైకి ఆటోలను అనుమంతించాలని అసెంబ్లీ లో కోరినట్లుగానే ఆదివారం రోజు చరవాణి ద్వారా దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తో మాట్లాడారు. దీంతో మంత్రి సురేఖ సానుకూలంగా స్పందించి త్వరలో అనుమతి ఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు. అందుకు ఆటో యజమానులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# ప్రాచీన కాలం నాటి ఆలయాలను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉంది





## - జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్..

కామారెడ్డి బ్యూరో జనవరి14 (వాయిస్ టుడే)బీ ప్రాచీన కాలం నాటి ఆలయాలను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బిక్కనూర్ మండల కేంద్రంలోని సిద్దిరామేశ్వర ఆలయం వద్ద ఆలయ కోనేరు పునరుద్ధరణ సందర్భంగా కోనేరు సమీపంలో ఓం నమో శివాయ, భరత నాట్య కార్యక్రమాన్ని కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పురాతన బావులను దాతల సహకారం పునరుద్ధరణ చేయడం వల్ల భావితరాలకు పురాతన కట్టడాల ప్రాముఖ్యత తెలుస్తుందని చెప్పారు. భోగి రోజు ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. జిల్లా ప్రజలకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. దాతలు కావూరి కల్పన, రమేష్ ముందుకు రావడం అభినందనీయం కొనియాడారు. తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుతూ పాడు బడిన బావులను పునరుద్ధరించడం వల్ల భూగర్భ జలాలు పెరుగుతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గుడి సంబరాలు భాగంగా పరంపర సౌజన్యంతో శంకరనంద కళాక్షేత్ర ఆధ్వర్యంలో ఓం నమో శివాయ, భరతనాట్య కార్యక్రమాలు నిర్వహించారు. శివపార్వతుల నృత్యం, భరతనాట్యం కల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుటుంబ సభ్యులు వచ్చి వీక్షించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, జిల్లా నలుమూలల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో ప్రజలు వచ్చి కల ప్రదర్శన ను తిలకించారు.



## ఘనంగా లక్ష్మీనారాయణ స్వామి కళ్యాణం



దోమకోండ జనవరి14( వాయిస్ టుడే) కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనారాయణ స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది.అనంతరం అన్నదాన కార్యక్రమం, సాయంకాలం స్వామివారి రథయాత్ర పట్టణంలో ని ప్రధాన వీధుల గుండా అలయ కమిటి ఊరేగింపు నిర్వహించారు.

## మేడిపల్లి పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసు నమోదు



మేడిపల్లి, జనవరి 14 (వాయిస్ టుడే) : మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో బోడుప్పల్ కు చెందిన మిస్సింగ్ కేసు నమోదు కాగా మేడిపల్లి పోలీసు వారు తెలిపిన వివరాల ప్రకారం గాదల నిత్య w/o శోభన్ బాబు, వయస్సు 20 సంవత్సరాలు, గృహిణి, కులం మాదిగ, వీరి నివాసం బయ్యన్న బోర్డు,బోడుప్పల్ అని పేర్కొంది.08/01/2024 11:30 గంటలకు ఆమె భర్త పేరు గాదల శోభన్ బాబు (లెట్) పరుశయ్య, వయస్సు 21 సంవత్సరాలు, తన స్నేహితుడితో కలిసి మేకను కొనడానికి వెళ్తున్నానని చెప్పి ఆమె ఇంటి నుండి పెయింటింగ్ పనిని వదిలేసి వెళ్లారు. అదే రోజు 6:30 నిమిషాలకు సాయంత్రం ఆమె భర్త ఫోన్ స్విచ్ ఆఫ్ అయిందని ఆమె భర్త కోసం తెలిసిన ప్రదేశాలను వెతికిన ఆచూకీ దొరకకపోవడంతో మేడిపల్లి పోలీసులను ఆశ్రయించడం జరిగింది. ఇందుకుగాను మేడిపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మేడిపల్లి ఇన్స్పెక్టర్ పి. సైదులు తెలిపారు.

## జిల్లాలో ఘనంగా సంక్రాంతి సంబరాలు



కామారెడ్డి జనవరి 14 వాయిస్ టుడే: కామారెడ్డి జిల్లాలో మకర సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం భోగి పండగ, గోదాదేవి కళ్యాణం, సోమవారం మకర సంక్రాంతి పండగ, మంగళవారం మకర సంక్రమణ, ఉత్తరాయణ పుణ్యకాలం పండగలను జిల్లావ్యాప్తంగా పిల్లా పాపలు కుటుంబ సమేతంగా ఆనందోత్సాహాలు మధ్య జరుపుకుంటున్నారు. ఇంటి ముందర ముగ్గులు సుందరంగా వేసి గంగిరెద్దుల విన్యాసాలతో చిన్నారులు సంబరాలు జరుపుకుంటున్నారు. స్కూల్లు సెలవు కావడంతో జిల్లా వ్యాప్తంగా పిల్లలతో, ఆటలు కేరింతలు, పతంగుల ఎగరవేతతో ఉల్లాసంగా, ఉత్సాహంగా గడుపుతున్నారు.

## కామారెడ్డి ఆసుపత్రి సూపర్వైజర్‌గా పనిచేసే వ్యక్తి కార్మికుల వద్ద డెబ్బై వేల రూపాయలు వసూలు

**చట్టరీత్య వారి పై చర్య తిసుకొవాలి**

**మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్ దశరథ్ డిమాండ్.**

కామారెడ్డి బ్యూరో జనవరి14( వాయిస్ టుడే)బీ కామారెడ్డి ఆసుపత్రి సూపర్వైజర్ గా పనిచేసే వ్యక్తి కార్మికుల వద్ద డెబ్బై వేల రూపాయలు వసూలు చేశారని వారిపై చట్టరీత్య చర్య తీసుకోవాలని మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉప అధ్యక్షులు ఎల్ దశరథ్ డిమాండ్ చెశారు. కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి కాంట్రాక్టర్ పై మెడికల్ కాలేజీ కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికులను మెడికల్ కాలేజ్ కి పంపించడం. గతంలో కామారెడ్డి ఆసుపత్రి సూపర్వైజర్ గా పనిచేసే వ్యక్తి కార్మికుల వద్ద డెబ్బై వేల రూపాయలు వసూలు చేయడం జరిగిందని, కామారెడ్డి సూపర్డెంట్ విజయలక్ష్మి స్పందించి డీఎంహెచ్ఓ, జిల్లా కలెక్టర్, చట్టరీత్య చర్య తీసుకోవాలని ఏఐటియుసి కామారెడ్డి జిల్లా కమిటీ మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉప అధ్యక్షులు డిమాండ్ చెశారు. అదేవిధంగా కామారెడ్డిలో ఏ వన్ కాంట్రాక్టు పండగ పూట మూడు నుంచి నాలుగు నెలల వరకు ప్రభుత్వం బిల్లులు ఇవ్వలేదని కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ, దోమకొండ, ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ పేషంట్ కేర్, సెక్యూరిటీ గార్డ్ కార్మికులకు గత నాలుగు నెలలుగా వేతనాలు లేక పండగ పూట పస్తులుండె పరిస్థితి ఏర్పడిందని, ఉన్నదాధికారులు స్పందించాలని లేనియెడల పెద్ద ఎత్తున నిర్వహిస్తామని హెచ్చరించారు. ఏవన్ కాంట్రాక్టర్ పై సబ్ కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, డిఎంహెచ్ఓ, కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి జిల్లా సూపర్డెంట్ విజయలక్ష్మి మేడం కోరారు. ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ సీనియర్ నాయకులు విఎల్ నరసింహారెడ్డి, మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుఎల్ దశరథ్, ఏఐటీయూసీ. జిల్లా అధ్యక్షులు పి బాలరాజ్, జిల్లా కార్యదర్శి ఎస్ ఆర్ రాజశేఖర్, ఏ ఐ టి యు సి. జిల్లా ఉపాధ్యక్షులు దుబాస్ రాములు పాల్గొన్నారు.

## నివాళులర్పించిన మంత్రి



కోదాడ, జనవరి14 (వాయిస్ టుడే ప్రతినిధి). సూర్యాపేట జిల్లా కోదాడ లోని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు నివాసంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన వేనేపల్లి దీపక్ రావు చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వెనే పల్లి చందర్రావు, మైనార్టీ నాయకులు అల్తా హుస్సేన్, శ్రీనివాస్ రెడ్డి, వేనేపల్లి సతీష్ తదితరులు

## గోధాదేవి-రంగధామ కళ్యాణంలో పాల్గొన్న పోచారం శ్రీనివాసరెడ్డి - పుష్ప దంపతులు

బాన్సువాడ జనవరి14 వాయిస్ టుడే: కామారెడ్డి జిల్లా బీర్కూరు మండలం తిమ్మాపూర్ గ్రామంలోని తెలంగాణ తిరుమల దేవస్థానం (టి టి డి) లో జరిగిన గోధాదేవి-రంగధామ కళ్యాణంలో కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్న మాజీ మంత్రి, మాజీ శాసన సభాపతి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి - పుష్ప దంపతులు. ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు.తదితరులు పాల్గొన్నారు.







# దౌలాపూర్‌లో సంక్రాంతి ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేత

**మొదటి బహుమతి ఆర్ మాధవి, రెండవ బహుమతి మద్దికుంట శిల్ప**

**సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు చిలుకూరి మహేందర్ రెడ్డి**

సిద్దిపేట/జగదేవపూర్, జనవరి 14 (వాయిస్ టుడే ప్రతినిధి) మన తెలుగు వారి సాంస్కృతి సాంప్రదాయాలను మనం కాపాడుకోవాలని సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు చిలుకూరి మహేందర్ రెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలంలోని దౌలాపూర్ గ్రామంలో ప్రతి ఏడాదికి ఒక్కసారి వస్తున్న సంక్రాత్రి పండుగను పురస్కరించుకొని ఆదివారం మహిళాలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బంగారు రెడ్డి ,సుధాకర్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పండగకు మహేందర్ రెడ్డి మహిళలను, యువకులను ప్రోత్సహిస్తూ వివిధ కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమైన విషయమని అన్నారు. గ్రామ మహిళలు యువతులు పెద్ద ఎత్తున వచ్చి పోటీల్లో పాల్గొన్నారు. మొదటి బహుమతి ఆర్ మాధవి, రెండవ బహుమతి మద్దికుంట శిల్ప, మూడవ బహుమతి శృతి ప్రోత్సాహ బహుమతులు నవనీత, సబితలు గెలుచుకున్నారు. ఈకార్యక్రమంలో కేశమైన మహేందర్ యాదవ్ చిలుకూరి మహిపాల్ రెడ్డి, జైపాల్ రెడ్డి, జూపల్లి మహేందర్, అంగన్వాడీ టీచర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

# మంత్రివర్గంలోకి వీర్లపల్లి శంకర్!



షాద్‌నగర్, జనవరి 14 : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి క్యాబినెట్‌లో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు చోటు కల్పిస్తున్నారన్న ప్రచారం జరుగుతోంది. సంక్రాంతి పండుగ తర్వాత క్యాబినెట్ విస్తరణలో ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఇవ్వనున్నట్టు తెలిసింది. సీఎం రేవంత్‌రెడ్డితో శంకర్ సన్నిహితంగా ఉండటంతో పాటు పార్టీ అధికారంలోకి రాకముందు పార్టీ పరంగా జిల్లాలో రేవంత్‌రెడ్డి ఏ పని అప్పగించినా బాధ్యతతో చేసేవారన్న పేరుంది. పదేళ్లుగా షాద్‌నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పునరుజ్జీవం పోయడంలో శంకర్‌ది కీలక పాత్ర. నియోజకవర్గంలో బలంగా ఉన్న బీఆర్ఎసను ఓడించి ఎమ్మెల్యే సీటును కైవసం చేసుకోవడంతో వీర్లపల్లి శంకర్‌పై సీఎం రేవంత్‌రెడ్డికి మరింత అభిమానం పెరిగిందని సమాచారం. కాగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రజక సామాజికవర్గం నుంచి ఒక్క బసవరాజు సారయ్య తప్ప వేరే ఎవరికీ మంత్రి పదవి దక్కలేదు. వీటన్నింటినీ పరిగణలోకి తీసుకొనే రజక సామాజికవర్గానికి చెందిన వీర్లపల్లి శంకర్‌ను తెలంగాణ మంత్రివర్గంలోకి తీసుకోనున్నట్లు విశ్వసనీయ సమాచారం.





# సంక్రాంతి పర్వదినాన్ని ప్రజలు ఆనందోత్సహాలతో జరుపుకోవాలి

## వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని

హనుమకొండ 14 జనవరి (వాయిస్ టు డే ప్రతినిధి) గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పతంగుల ఉత్సవం (కైట్ ఫెస్టివల్ ) హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఆదివారం ఉత్సాహంగా సాగింది. ఈ కైట్ ఫెస్టివల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కైట్ ఫెస్టివల్ ను ప్రారంభించి అక్కడికి వచ్చిన యువతీయువకులతో కలిసి పతంగులను ఎగురవేశారు. తదనంతరం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినాన్ని ప్రజలు ఆనందోత్సహాలతో జరుపుకోవాలన్నారు. ఈ సందర్భంగా తన చిన్ననాటి జ్ఞాపకాలను ఎమ్మెల్యే గుర్తు చేసుకున్నారు. సంక్రాంతి పండగ సమయంలో బాల్యంలో తన మిత్రులతో కలిసి పండగ ను ఆనందోత్సాహాలతో జరుపుకొనేవారమని, పండగ సందర్భంగా పతంగులను ఎగురవేసేవారమని అన్నారు. గతంలో ఎంతో వేడుకగా , ఉత్సాహంగా పండగలను జరుపుకునేవారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఈ వీ శ్రీనివాస్ రావు పర్యాటక శాఖ, మున్సిపల్ అధికారులు, పలువురు కార్పొరేటర్లతో పాటు చిన్నారులు, యువతీయువకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భద్రాద్రి రామాలయంలో ధనుర్మాస ఉత్సవాలు



భద్రాద్రి కొత్తగూడెం: భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారి సన్నిధిలో ధనుర్మాస ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. అందులో బాగంగా ఆదివారం బేడా మండపంలో శ్రీ రంగనాథ గోదాదేవి కళ్యాణ వేడుక జరుగనుంది. బోగి పండుగ సందర్భంగా స్వామివార్లకు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ఈ సందర్భంగా శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి దర్శనానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. చుట్టుప్రక్కల ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలి రావడంతో దేవస్థానం కిటకిటలాడుతోంది. ఏటా భోగి రోజు గోదాదేవి రంగనాథుల కళ్యాణం జరుగుతుంది. వైష్ణవ ఆలయాల్లో జరిగే ఈ కళ్యాణ వేడుక తిలకించేందుకు రెండుకళ్లు సరిపోవు...గోదాదేవి శ్రీ రంగనాథుడిలో ఐక్యం అయ్యే ఆ వేడుక చూసిన అవివాహితులకు కళ్యాణ యోగం, పెళ్లి అయిన వారు జీవితంలో సంతోషంగా ఉంటారని పండితులు చెబుతున్నారు.



# సైన్స్‌తోనే సమాజ అభివృద్ధి

## పోస్టర్ ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, జనవరి 14: సైన్స్ ద్వారానే సమాజ అభి వృద్ధి సాధ్యమని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. జన విజ్ఞాన వేదిక జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ వాల్ పోస్టర్‌ను ఆదివారం క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో నెలకొన్న మూఢ విశ్వాసాలను నిర్మూలించాలంటే సైన్సును విస్తృతంగా ప్రచారం చేయాలని, ప్రతీ ఒక్కరు ప్రశ్నించే తత్వాన్ని అల వర్చుకొని హేతుబద్ధంగా జీవించాలని అన్నారు. విద్యార్థులలో సృజనాత్మకత పెంపొందించేందుకు జన విజ్ఞాన వేదిక నిర్వహి స్తున్న చెకుముకి టాలెంట్ టెస్ట్ ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యుడు సి.రామరాజు, జిల్లా అధ్యక్షుడు గుర్రం అంజనేయులు, ప్రధాన కార్యదర్శి సంపతి రమేష్, ఉపాధ్యక్షుడు ప్యారం లక్ష్మీ నారాయణ, కార్యదర్శి మెడపట్ల కిషన్ పాల్గొన్నారు.

# కోదండరాంను కలిసిన టీవీవీ నాయకులు

పరిగి, జనవరి 14: విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షుడు జి.వెంకట్‌రాంలు ఆధ్వర్యంలో ఆదివారం టీజేఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాంను కలిశారు. వెంకట్‌రాంల బృందం ఆయన సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. కొదండరాంను కలిసినవారిలో కౌన్సిలర్ సోమశేఖర్, టీవీవీ రాష్ట్ర కార్యదర్శి రవీందర్‌గౌడ్, ఉపాధ్యక్షుడు విజయ్‌కుమార్, నాయకులు అజయ్, సాయిరనెడ్డి, తులజసింగ్‌లు ఉన్నారు.





# అంగరంగ వైభవంగా కళ్యాణోత్సవం

కోదాడ ,జనవరి 14(వాయిస్ టుడే ప్రతినిధి.) సూర్యాపేట జిల్లా నడిగూడెంలో ఘనంగా గోదా రంగనాయక స్వామి కళ్యాణోత్సవం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఆదివారం నడిగూడెంలోని శ్రీ కోదండరామ స్వామి దేవాలయంలో గోదా రంగనాయక స్వామి కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కల్యాణోత్సవాన్ని తిలకించారు స్థానిక భక్తులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సాంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక కైట్ ఫెస్టివల్...

**కోదాడకు కొత్త శోభన తెచ్చిన కైట్ ఫెస్టివల్: విద్యాధికారి సలీం షరీఫ్..**




కోదాడ : జనవరి14 (వాయిస్ టుడే ప్రతినిధి ). సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రత్యేకగా కైట్ ఫెస్టివల్ నిలిచిందని కోదాడ విద్యాధికారి సలీం షరీఫ్ అన్నారు. ఆదివారం బైపాస్ ప్లే గ్రౌండ్లో వాసవి యూత్ క్లబ్ కోదాడ ఆధ్వర్యంలో నిర్వహించిన కైట్ ఫెస్టివల్ ను ప్రారంభించి అనంతరం మాట్లాడారు.... కోదాడ ప్రాంతంలో కైట్ ఫెస్టివల్ నిర్వహించడం ఇదే ప్రధమమని, ఈ ఫెస్టివల్ కు పతంగులు ఎగురవేయ్యడానికి వంద మంది యువకులు రావడం, ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ ప్రైస్ ఇవ్వడం అభినందనీయమన్నారు. సామాజిక సేవలో ముందుండే వాసవి యూత్ క్లబ్ ఈ ఫెస్టివల్ నిర్వహించడం కోదాడకు కొత్త శోభను తెచ్చిందన్నారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ వంగవీటి గురుమూర్తి మాట్లాడుతూ వాసవి క్లబ్ సేవా కార్యక్రమాలతో పాటు భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా పలు కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. మొట్టమొదటిగా కోదాడలో కైట్ ఫెస్టివల్ను నిర్వహించడం అభినందనీయమన్నారు వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మున్ముందు కార్యక్రమాలు విరివిగా కొనసాగించాలని ఆయన ఆకాంక్షించారు. కైట్ ఫెస్టివల్ కు న్యాయ నిర్ణీతలుగా విశ్వజ్ఞాచారి ఏడుకొండలు ,ఉపేందర్ ప్రభాకర్లు వ్యవహరించారు. అనంతరం విజేతలకు బహుమతి ప్రధానం నిర్వహించటంతో పాటు పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి స్థానిక పి పి ఆర్ మాల్ వారు అందజేసిన గిఫ్ట్ ఓచర్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి యూత్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ఇమ్మడి అనంత చక్రవర్తి ,డాక్టర్ వంగవీటి భరత్ చంద్ర వాసవి క్లబ్ బాధ్యులు పబ్బా గీత ,గరిన శ్రీనివాసరావు, చల్లా లక్ష్మీనరసయ్య ,జెగిని ప్రసాద్ అధ్యక్షులు ఇమ్మడి రమేష్ , గుండ్ల రాజశేఖర్, రాయపూడి వెంకటనారాయణ, పందిరి సత్యనారాయణ, బెలిదే భరత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకంక్షలు

**– ఎస్పి, రాహుల్ హెగ్డే ఐపిఎస్**



సూర్యాపేట, జనవరి 14(వాయిస్ టుడే ప్రతినిధి.) సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లా పోలీసు శాఖ తరపున ప్రజలకు పండగ శుభాకాంక్షలు, అందరూ కలిసిమెలిసి ఉత్సవాలను సంతోషంగా జరుపుకోవాలి, ఎవ్వరూ వివాదాలు, గొడవలు పెట్టుకోవద్దు. జూదం, మట్కా, కోళ్ల పందాలు నిర్వహించవద్దు. గ్రామాలలో ముగ్గులు, ఆటల పోటీలు నిర్వహించుకునే వారు అనుమతుల తో ప్రశాంతంగా నిర్వహించుకోవాలని. యువత ఆదర్శంగా ఉండాలి. ప్రయాణ సమయంలో జాగ్రత్తలు పాటించాలి. అత్యవసర సమయంలో డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసు సేవలు వినియోగించుకోవాలని సూర్యాపేట ఎస్పి కోరారు.

# ఆర్టీసీ కార్మిక సంఘాలతో త్వరలో సమావేశం



భగత్‌నగర్, జనవరి 14: తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్మిక సంఘాల ప్రతినిధులతో త్వరలో సమా వేశం ఏర్పాటు చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం కరీంనగర్ వచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన ప్రతినిధులతో మాట్లాడారు. యూని యన్ నాయకులు మంత్రికి ఆర్టీసీ పరిస్థితులను వివరించారు. ఈ సందర్భంగా స్టాఫ్ వర్కర్స్ యూనియన్ (ఐఎన్‌టియుసి) రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ జక్కుల మల్లేశం మాట్లాడుతూ ఆర్టీసీని రాష్ట్ర ప్రభుత్వంలో విలీన ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. దానికి సంబంధించిన విధి విధానాల కోసం అధికారులతో వేసే కమిటీలో యూనియన్ నాయకులకు ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. ఆర్టీసీ ఉద్యోగులకు ట్రెజరీల ద్వారా వేతనాలు అందించే విధంగా కృషి చేయాలన్నారు. ఆర్టీసీ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న పీఆర్‌సీ అమలు చేయడంతో పాటు డీఏ బకాయిలను విడుదల చేయాలన్నారు. వెల్ఫేర్ కమిటీలను రద్దు చేసి కార్మిక సంఘాలను అనుమతించే విధంగా చొరవ తీసుకోవాలన్నారు. ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రభుత్వానికి వినతిపత్రాలు అందించామన్నారు. తమ వినతికి రాష్ట్ర మంత్రి సానుకూలంగా స్పందించి త్వరలోనే ఆర్టీసీ కార్మిక సంఘాలు, ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి ఆర్టీసీ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం

హైదరాబాద్
సోమవారం, 15 జనవరి, 2024




## ఇలాంటి సినిమాలే చేయాలంటున్నారు: నాగార్జున

'నా సామిరంగ' లాంటి చిత్రాలే చేయాలంటూ అభిమానులు మెసేజ్‌లు పంపుతున్నారని ప్రముఖ నటుడు నాగార్జున అన్నారు. ఈయన హీరోగా కొరియోగ్రాఫర్ విజయ్ బిన్నీ తెరకెక్కించిన చిత్రమిది. సంక్రాంతి కానుకగా జనవరి 14న విడుదలైంది. సినిమాకి వచ్చిన స్పందనపై ఆనందం వ్యక్తం చేసిన చిత్ర బృందం ప్రెస్‌మీట్ నిర్వహించి ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపింది. పండగ శుభాకాంక్షలు చెప్పింది.

నాగార్జున మాట్లాడుతూ.. "మమ్మల్ని ఆదరించిన తెలుగు ప్రేక్షకులందరికీ కృతజ్ఞతలు. నా అభిమానులంతా చాలా ఆనందంగా ఉన్నారు. ఇలాంటి సినిమాలే చేయాలంటూ పలువురు మెసేజ్‌లు చేస్తున్నారు. కొందరు లేఖలు రాసి మా ఇంట్లో వేశారు. వారి సంతోషాన్ని చూస్తుంటే నాకు తృప్తిగా ఉంది. ఈ సినిమా సంక్రాంతికి విడుదలకావాలని, విజయం అందుకోవాలని ప్రతి ఒక్కరం ప్రేమతో పనిచేశాం. మేం ఊహించిన ఫలితం వచ్చింది. ఈ చిత్రానికి స్టార్.. కీరవాణి. ఆయన అందించిన పాటలు, నేపథ్య సంగీతం అద్భుతంగా ఉన్నాయి. విజయ్ బిన్నీ రోజుకు రెండు/మూడు గంటలే పడుకునేవాడు. సినిమాపైనే దృష్టి ఉండాలనే ఉద్దేశంతో ఫ్యామిలీని వైజాగ్ పంపించాడు. ఎన్నో పాత్రలున్న ఇలాంటి సినిమాని డీల్ చేయడం తేలిక కాదు. దర్శకుడిగా అతడికి మంచి భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షిస్తున్నా. అల్లరి నరేశ్‌తో కలిసి నటించడం మంచి అనుభూతి కలిగించింది. రాజ్ తరుణ్, ఆషికా రంగనాథ్, రుక్సర్ ధిల్లాన్, మిర్నా మేనన్ చక్కగా నటించారు" అని అన్నారు.

## బొకే అందుకోవాలంటే భయమేస్తోంది: సమంత

స్టార్ హీరోయిన్ సమంత నటనకు విరామం ప్రకటించి ఆరోగ్యంపై పూర్తి శ్రద్ధ పెట్టారు. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే ఆమె తాజాగా ఓ అందమైన ఫొటోను షేర్ చేశారు. పువ్వుల బొకే అందుకుంటున్నట్లు ఉన్న చిత్రాన్ని పంచుకున్న సమంత.. వాటిని తాకాలంటే భయమేస్తోందని పేర్కొన్నారు. 'ఇలాంటి బొకేలు చూసినప్పుడు మిశ్రమ భావనలు కలుగుతాయి. ఎందుకంటే నేను పువ్వులను ఇష్టపడతాను. కానీ నా శరీరానికి వీటి వల్ల ఎలర్జీ వస్తుంది. గతంలో ఈ పువ్వుల కారణంగానే నేను ఎమర్జెన్సీ రూమ్‌కు వెళ్లాల్సొచ్చింది. అందుకే వీటిని చూస్తే భయమేస్తుంది' అని రాశారు. ఇది వైరల్‌గా మారడంతో దీన్ని చూసిన వారంతా ఇందులో సమంత చాలా క్యూట్‌గా ఉన్నారంటూ కామెంట్స్ చేస్తున్నారు.





## ప్రతి సంక్రాంతికి ఒక మూవీ

### - ప్రశాంత్‌వర్మ



ఇక నుంచి ప్రతి సంక్రాంతికి ఒక సూపర్ హీరో మూవీతో ప్రేక్షకుల ముందుకు వస్తామని దర్శకుడు ప్రశాంత్ వర్మ తెలిపారు. ఆయన దర్శకత్వంలో రూపొందిన తాజా చిత్రం 'హను-మాన్' . తేజ సజ్జా కథానాయకుడు. సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని నమోదు చేసి, కలెక్షన్ల వర్షం కురిపిస్తోంది. ఈ సందర్భంగా 'హను-మాన్' విశేషాలతో పాటు, తన తర్వాతి ప్రాజెక్ట్‌ల గురించి ఆసక్తికర విషయాలను ప్రశాంత్ వర్మ ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు.

**హను-మాన్ ఒక భాగం మాత్రమే!**

"హను-మాన్' చుట్టూ చాలా ఉపకథలు ఉంటాయి. 'నేను ఇచ్చిన మాట నిలబెట్టుకున్నా' అని ఈ మూవీలో సముద్రఖని పాత్ర చెబుతుంది. మరి హనుమంతుడు రాముడికి ఇచ్చిన మాట ఏంటి? అనేది తర్వాత పార్ట్‌లో చూస్తారు. 'హనుమాన్' కేవలం ఒక భాగం మాత్రమే. దీనికి సీక్వెల్స్, ప్రీక్వెల్స్ చేయాలనే ఆలోచన కూడా ఉంది. షూటింగ్ మొదలు పెట్టినప్పుడు సముద్రఖని పోషించిన విభీషణుడి పాత్ర లేదు. దీన్నొక ఫ్రాంఛైజీలా తీసుకురావాలనుకున్నప్పుడు ఈ పాత్రను క్రియేట్ చేశాం"

**ఏది తీయాలనుకుంటామో దాన్నే తీస్తాం!**

"నా దగ్గర ప్రస్తుతం 12మంది రచయితలు ఉన్నారు. రైటింగ్‌ను ఒక ప్రొఫెషన్‌గా మార్చి వాళ్లతో కలిసి పనిచేస్తున్నా. నాతో ఉన్నవాళ్లు ఎవరూ ఇబ్బంది పడకూడదనే అందరికీ పక్కాగా జీతాలు ఇస్తున్నా. కొన్నేళ్ల కిందటే ఈ పని చేశా. నాకు వచ్చిన ప్రతి ఐడియాను వాళ్లతో పంచుకుంటా. వాళ్లకు వచ్చిన ఆలోచనలను చర్చించి, ది బెస్ట్‌ను సెలక్ట్ చేసుకుంటాం.

**20 స్క్రిప్ట్‌లు.. ఆరుగురు సూపర్ హీరోలు..**

"నేను దర్శకత్వం వహించే ఏ సినిమా అయినా చిత్రీకరణ పూర్తయ్యే వరకూ రిలీజ్ డేట్ ప్రకటించొద్దని నిర్మాతకు చెబుతా. 'కల్కి' విషయంలో జరిగిన పొరపాటు కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నా. ఎందుకంటే ముందుగానే రిలీజ్ డేట్ చెప్పేస్తే, నేను అందుకు తగినట్లు పనిచేయడం కష్టం. అలాగే, 'హను-మాన్' వచ్చే వరకూ 'ప్రశాంత్ సినిమాటిక్ యూనివర్స్' గురించి ప్రకటించకూడదనుకున్నా. ఈ యూనివర్స్‌కు సంబంధించి మొత్తం 20 స్క్రిప్ట్‌లు ఉన్నాయి. ఫస్ట్ ఫేజ్‌లో ఆరుగురు సూపర్ హీరోల సినిమాలు తీస్తాం. అందుకు సంబంధించిన వివరాలు చెప్పడానికి ఇంకాస్త సమయం ఉంది. నాతో పాటు కొత్త దర్శకులు కూడా పరిచయమవుతారు. ప్రశాంత్ సినిమాటిక్ యూనివర్స్ నుంచి ప్రతి సంక్రాంతికి ఒక మూవీ వస్తుంది. 'జై హనుమాన్', 'అధీర'తో పాటు సూపర్ విమెన్ కథలు కూడా వస్తాయి. ప్రస్తుతం మూడు సినిమాలను రెడీ చేస్తున్నాం.

## వెంటనే 'హను-మాన్' ప్రదర్శించండి..

**ఆయా థియేటర్స్‌కు నిర్మాతల మండలి ఆదేశాలు**




'హను-మాన్' థియేటర్ల విషయంలో కొన్ని రోజుల నుంచి ఓ వివాదం కొనసాగుతోంది. నైజాంలో పలు థియేటర్లు ముందుగా చేసుకున్న ఒప్పందాన్ని పక్కనపెట్టాయి. దీనిపై చిత్ర నిర్మాత నిరంజన్ రెడ్డి, మైత్రీ మూవీ మేకర్స్ డిస్ట్రిబ్యూటర్స్ తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలిని ఆశ్రయించారు. ఈ విషయం తెలుసుకున్న టీఎఫ్‌పీసీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇలాంటి చర్యల వల్ల తెలుగు సినీ పరిశ్రమ మనుగడకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని హెచ్చరించింది.

"జనవరి 12 నుంచి 'హను-మాన్'ను ప్రదర్శించేందుకు వీలుగా మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్లతో తెలంగాణలోని కొన్ని థియేటర్ల యజమానులు ఒప్పందం చేసుకున్నారు. వాటిని బేఖాతరు చేస్తూ నైజాంలోని పలు థియేటర్లలో దీనిని ప్రదర్శించలేదు. దీనివల్ల చిత్ర నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లకు అపార నష్టం వాటిల్లింది. ముందు చేసుకున్న ఒప్పందం ప్రకారం ఆయా థియేటర్లలో వెంటనే 'హను-మాన్' ప్రదర్శించాలి. ఇప్పటివరకూ జరిగిన నష్టాన్ని వాళ్లే భరించాలి" అని తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి ప్రెస్‌నోట్ రిలీజ్ చేసింది.

## బ్యాడ్ రివ్యూ గుడ్ ఫిల్మ్‌ని డ్యామేజ్ చేయలేదు: 'సైంధవ్' డైరెక్టర్



"గుడ్ రివ్యూ బ్యాడ్ ఫిల్మ్‌ని రక్షించలేదు. బ్యాడ్ రివ్యూ గుడ్ ఫిల్మ్‌ని డ్యామేజ్ చేయలేదు" అని పేర్కొన్నారు 'సైంధవ్' డైరెక్టర్ శైలేష్ కొలను . వెంకటేశ్ హీరోగా శైలేష్ తెరకెక్కించిన ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 13న విడుదలైంది. వెంకటేశ్ హైదరాబాద్‌లోని పలు థియేటర్లకు వెళ్లి ప్రేక్షకుల స్పందనను నేరుగా చూశారు. సంబంధిత వీడియోను శైలేష్ 'ఎక్స్' (ఇంతకు ముందు ట్విటర్)లో పోస్ట్ చేస్తూ పైవిధంగా వ్యాఖ్యానించారు. సినిమా విడుదలై రెండు రోజులే అయిందని, రిలాక్స్ అయి ఫుల్ రన్ ఫలితం ఎలా ఉంటుందో చూడాలని కోరారు. ఆ తర్వాత మాట్లాడతానని అన్నారు.

"ఏది ఏమైనా మంచి చిత్రానికి ప్రేక్షకాదరణ లభిస్తుంది. మౌత్ టాక్‌పై నాకు నమ్మకం ఉంది. ఈ సంక్రాంతికి ప్రేక్షకులకు మేం విభిన్న కథా చిత్రాన్ని అందించాం. అత్యధిక మంది థియేటర్లకు వెళ్లి ఈ సినిమాని చూస్తుండడం ఆనందంగా ఉంది" అని పేర్కొన్నారు.

## మారుతి, రాజ్ తరుణ్ సినిమా.. 'భలే ఉన్నాడే'



దర్శకుడిగా, నిర్మాతగా ఎన్నో బ్లాక్‌బస్టర్ చిత్రాలను అందించిన డైరెక్టర్ మారుతి యూనిక్ కాన్సెప్ట్‌లతో విలక్షణమైన సినిమాలు చేస్తున్నారు. ప్రస్తుతం రెబల్ స్టార్ ప్రభాస్‌తో పాన్ ఇండియా చిత్రాన్ని రూపొందిస్తున్న ఆయన తన కొత్త ప్రొడక్షన్ వెంచర్‌ను అనౌన్స్ చేశారు. మారుతీ టీమ్ ప్రొడక్ట్ సమర్పణలో రవికిరణ్ ఆర్ట్స్ ప్రొడక్షన్ నంబర్ 1గా ఎన్వీ కిరణ్ కుమార్ ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు.

విభిన్నమైన సబ్జెక్ట్‌లతో ఆకట్టుకుంటున్న యంగ్ హీరో రాజ్ తరుణ్ ఈ హోల్సమ్ ఎంటర్‌టైనర్‌లో కథానాయకుడిగా నటిస్తున్నారు. గీతా సుబ్రమణ్యం, పెళ్లి గోల 2, U&I హలో వరల్డ్ లాంటి విజయవంతమైన వెబ్ సిరీస్‌లను అందించిన జె శివసాయి వర్ధన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించనున్నారు. అందరికీ భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ, మేకర్స్ ఈ చిత్రం టైటిల్, ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు.

ఈ సినిమాకు 'భలే ఉన్నాడే అనే టైటిల్ పెట్టారు. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో రాజ్ తరుణ్‌ని రాధగా ప్రజెంట్ చేశారు. ఫస్ట్ లుక్ చాలా ఆసక్తికరంగా వుంది. రాజ్ తరుణ్ అందమైన చిరునవ్వుతో నడుస్తున్నప్పుడు బ్యాక్‌గ్రౌండ్‌లో పువ్వులు, అతని డ్రేపింగ్ యాక్సెసరీలు, మేకప్ వస్తువులు కనిపించం క్యూరియాసిటీని పెంచింది. ఫస్ట్ లుక్ పోస్టర్ పాజిటివ్ వైబ్‌లను క్రియేట్ చేస్తుంది. నగేష్ బానెల్లా డీవోపీగా పని చేస్తున్న ఈ చిత్రానికి శేఖర్ చంద్ర సంగీతం అందిస్తున్నారు. బిజి గోవిందరాజు, ముక్కర మురళీధర్ రెడ్డి ఎగ్జిక్యూటివ్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. లైన్ ప్రొడ్యూసర్ దాసరి వెంకట సతీష్, ప్రొడక్షన్ కంట్రోలర్ బి రామకృష్ణ రాజు. శ్రీకాంత్ పట్నాయక్ ఆర్ ఎడిటర్ కాగ, "బేబీ" ఫేం సురేష్ భీమగాని ఆర్ట్ డైరెక్టర్, శివ కుమార్ మచ్చ ప్రొడక్షన్ డిజైనర్. దేవ్ సహ రచయిత. ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు మేకర్స్ త్వరలో తెలియజేయనున్నారు.

## 'హనుమాన్'తో ప్రశాంత్ వర్మ ఇండస్ట్రీకి పాఠాన్ని నేర్పాడు: రామ్ గోపాల్ వర్మ



'హనుమాన్' దర్శకుడు ప్రశాంత్ వర్మను ప్రశంసలతో ముంచెత్తారు రామ్ గోపాల్ వర్మ. పాన్ ఇండియా స్థాయిలో విడుదలైన ఈ చిత్రం విజయాన్ని సొంతం చేసుకుంది. దీంతో ఈ దర్శకుడి పేరు దేశవ్యాప్తంగా మారుమోగుతోంది. తాజాగా ఆయన తెలివితేటలను మెచ్చుకుంటూ రామ్ గోపాల్ వర్మ ఓ ప్రత్యేక వీడియో పోస్ట్ చేశారు. "తక్కువ బడ్జెట్‌తో కూడా అద్భుతమైన వీఎఫ్ఎక్స్ చిత్రాలను తెరకెక్కించొచ్చని ప్రశాంత్ వర్మ నిరూపించాడు. ఇలాంటి సినిమాలు తీయాలంటే వందల కోట్లు కావాలని భావించే వారికి చెంపదెబ్బలా దీన్ని తీసుకువచ్చారు. ఈ చిత్రంతో ఇండస్ట్రీకి గొప్ప పాఠాన్ని నేర్పాడు. పరిమిత బడ్జెట్‌లో ఇంత అద్భుతమైన సినిమాను తీయాలంటే చాలా తెలివి ఉండాలి. సమగ్రత, పట్టుదల, నిరంతర శ్రమ ఉంటేనే ఇది సాధ్యమవుతుంది. ఈ సినిమా విజయం సాధించినందుకు మాత్రమే కాదు.. ఎంతోమందికి మంచి పాఠాన్ని నేర్పినందుకు నేను ప్రశాంత్‌ను అభినందించాలనుకుంటున్నా. ఇండస్ట్రీ మొత్తం తరఫున నేను ధన్యవాదాలు చెబుతున్నాను" అని ప్రశంసించారు. ఈ చిత్ర విజయంపై హీరో తేజ సజ్జా ఆనందం వ్యక్తం చేశారు. ఆరంభంలో కొన్ని ఇబ్బందులు ఎదురయ్యాయని వాటిని దాటేందుకు దైవశక్తే తోడుందన్నారు. హనుమంతుడు సముద్రం దాటినట్లు ఈ చిత్రం కూడా అన్ని అడ్డంకులు దాటుకొని థియేటర్లలోకి వచ్చిందని చెప్పారు. తన కెరీర్‌లో ఇది మైలురాయి లాంటి సినిమా అని పేర్కొన్నారు.